

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 444 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 25 జూలై 2025 | వెల : 4/-



## దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు

- పేల్చిసిన భారత భద్రతా బలగాలు
- ఈ ఆపరేషన్‌లో అదుపులోకి మొత్తం ఆరు డ్రోన్లు
- వాటిల్లో మూడు డ్రోన్లు ఏరియల్ ఫొటోగ్రఫీ,వీడియోల్ని తీసేందుకు ఉపయోగించే డీజీఐ మావిక్ డ్రోన్‌లు
- భారత భద్రతా బలగాలు చేపట్టిన ఈ ఆపరేషన్లు పాకిస్తాన్ ప్రేరిత నార్కో-టెర్రర్ నెట్‌వర్క్‌లపై గట్టి దెబ్బ

# పుట్టుకతో ప్రధాని మోదీ ఓబీసీ కాదు



- కులగణన.. 88 కోట్ల పేజీల్లో సర్వే డేటా
- ఓబీసీల కోసం ప్రధాని మోదీ మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదు
- దేశం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే త్యాగాలు చేసింది
- తెలంగాణ మోడల్ అంటే ఏమిటో తెలిపేందుకే ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- దేశానికి ఒక దశ దిశను చూపించేలా ఈ కుల గణన సర్వే చేపట్టాం
- దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన ప్రక్రియ నిర్వహించాం

**న్యూఢిల్లీ**

"తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చింది" అని అన్నారు. పుట్టుకతో ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ ఓబీసీ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓబీసీల కోసం ప్రధాని మోదీ మనస్ఫూర్తిగా చేసిందేమీ లేదని కుండబద్దలు కొట్టారు. అయితే దేశం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే - మిగతా3లో



ఫిన్‌టెక్, స్టార్టప్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా

## ఫ్యూచర్ సిటీ

- 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పం
- భౌగోళికంగా చిన్నదైనా.. ఆశయాలు, ఆచరణలో తెలంగాణ చాలా పెద్దది
- "2024 - 25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది
- ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది
- రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



భారత్-యూకే మధ్య

## కీలక ట్రేడ్ డీల్

- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు
- ఇండియా, ఇంగ్లాండ్ మధ్య కీలక వాణిజ్య ఒప్పందం
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం
- భారత్‌లో త్వరలో ఆరు బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు
- ఇరుదేశాల సేవల రంగం.. ఆర్థిక, సాంకేతిక రంగాలకు ఊతమిస్తుంది

## నకిలీ ఓటర్లను మేము ఎలా అనుమతిస్తాం?

- "మన దేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తల్లి లాంటిది
- దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాం
- విమర్శలు, వివాదాలకు భయపడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మేం ఎలా పనిచేయగలం?
- ద ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ ప్రకటన




# రాష్ట్రంలో భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి



- అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం ఆదేశాలు
- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలి
- భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి
- ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు

**హైదరాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. ఢిల్లీలో ఉన్న ఆయన సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండిపోయి వరద ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కునేందుకు, - మిగతా3లో



## నాలుగోరోజూ సాగని చర్చ..

- ఉభయ సభలు వాయిదా
- ప్రతిపక్ష ఎంపీల నిరసనలు, రభస కొనసాగడంతో వరుసగా గందరగోళం పరిస్థితులు
- బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన
- విపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం

## పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- పింఛన్లు అందించడం సామాజిక బాధ్యత
- పింఛన్ లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పెన్షన్ అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలి
- పేదరిక నిర్మూలన కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు ఇస్తున్నాం
- ప్రమాద బీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**హైదరాబాద్**

పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. పింఛన్ లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పెన్షన్ అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. పింఛన్లు అందించడం సామాజిక బాధ్యత అని ఉద్ఘాటించారు. చేయూత పెన్షన్ల పంపిణీపై ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క గురువారం - మిగతా3లో



మాజీ మంత్రి మల్లారెడ్డికి బిగ్ షాక్..

## పోలీసుల నోటీసులు

మల్లారెడ్డి హాస్పిటల్స్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను పరిశీలించినట్లు ప్రచారం

అనుమానాస్పదంగా భారీ స్థాయిలో నగదు లావాదేవీలు జరగడంతో ఐటీ అధికారులు సోదాలు చేశారనే పుకార్లు

ఈ మేరకు మల్లారెడ్డి హాస్పిటల్ చైర్మన్ భద్రారెడ్డి నివాసంలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిట్లు జోరుగా ప్రచారం

## ఛత్తీస్‌గఢ్‌లో 51 మంది మావోయిస్టుల లొంగుబాటు!



- సుక్మా జిల్లాలో లొంగిపోయిన మావోయిస్టులు
- 2024 నుంచి ఇప్పటివరకు బీజాపుర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు హతమయ్యారు
- 803 మంది అరెస్టు కాగా.. 431 మంది లొంగిపోయారు

# నకిలీ ఓటర్లను మేము ఎలా అనుమతిస్తాం?

**ఢిల్లీ:** బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్షాల విమర్శలపై తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. నకిలీ ఓటర్లను ఎలా అనుమతిస్తామంటూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థించుకుంది. ఈమేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. “మన దేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తల్లి లాంటిది. దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాం. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశాం. విమర్శలు, వివాదాలకు భయపడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మేం ఎలా పనిచేయగలం? చనిపోయిన ఓటర్ల పేరుతో నకిలీ ఓట్లను ఎలా అనుమతిస్తాం? శాశ్వతంగా వలస వచ్చిన వారు, రెండు ప్రాంతాల్లో ఓటు రిజిస్టర్ చేసుకున్న వారు, విదేశీయులతో ఎలా ఓటు వేయిస్తాం? పారదర్శక పనితీరు కోసం ప్రక్షాళన చేయకూడదా? రాజకీయ




సిద్ధాంతాలకు అతీతంగా దేశ పౌరులంతా ఈ ప్రశ్నలపై పునరాలోచన చేయాలి” అని సీఈసీ తన ప్రకటనలో సూచించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణలో కీలక విషయాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు మారినట్లు ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండు చోట్ల ఓటు నమోదు చేసుకున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. ఇప్పటివరకు 7.68 కోట్ల మంది వివరాలను సేకరించినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఆగస్టు 1 నుంచి ముసాయిదా ఎన్నికల జాబితా ప్రచురించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇప్పటికే వీటికి సంబంధించిన వివరాలను రాష్ట్రంలోని 12 ప్రధాన పార్టీలతో పంచుకున్నామని, తద్వారా పేర్లను ఎందుకు తొలగించామో అందరికీ తెలుస్తుందని పేర్కొంది. సెప్టెంబర్ 1 వరకు సామాన్యులు సహా ఎవరైనా అభ్యంతరాలు తెలపవచ్చని సూచించింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# నాలుగోరోజూ సాగని చర్చ..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నాలురోజు కూడా ఎలాంటి చర్చా లేకుండానే ముగిశాయి. ప్రతిపక్ష ఎంపీల నిరసనలు, రభస కొనసాగడంతో వరుసగా గురువారం కూడా సమావేశాలో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి. సభా కార్యకలాపాలకు తీవ్ర అవరోధం ఏర్పడడంతో రాజ్యసభ లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా నాలుగోరోజు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. వాయిదా తీర్మానాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చకు పట్టుబట్టారు. స్పీకర్ ఓం బిర్లా ఎంత నచ్చజెప్పినా సభ్యులు వినిపించుకోలేదు. సభలో తమ నిరసనలు కొనసాగించారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. విపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అయితే మధ్యాహ్నం సభ ప్రారంభమైనప్పటికీ అదే పరిస్థితి కొనసాగింది. దీంతో సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ ఇదే



పరిస్థితి కొనసాగింది. విపక్ష సభ్యుల నిరసనల మధ్యే ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.

**విపక్షాల ప్రధాన డిమాండ్లు**

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాకు ప్రత్యేక నిశిత సవరణ (సర్) చేపట్టడం, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించడం వంటి అంశాలపై వెంటనే చర్చను చేపట్టాలన్న విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎడారి దేశంలో ఇసుక కొరత..

# విదేశాల నుంచి దిగుమతి!

**ఇంటర్నెట్‌డెస్క్:** ఏడారి దేశం అనగానే చటుక్కున గుర్తొచ్చేది సౌదీ అరేబియా ఆ దేశ భూభాగంలో 95 శాతం ఎడారే. అలాంటి దేశంలో ఇసుక కొరత అంటే ఆశ్చర్యంగా ఉంది కదూ. నిజమే.. సౌదీ అరేబియా ఇతర దేశాల నుంచి ఇసుకను దిగుమతి చేసుకుంటోంది. ఎందుకో తెలుసా..? అక్కడ లభించే ఇసుక నిర్మాణాలకు ఉపయోగపడకపోవడమే. విజన్ 2030లో భాగంగా సౌదీ అరేబియా భారీ కట్టడాలను నిర్మిస్తోంది. వీటికి అవసరమైన ఇసుకను ఆస్ట్రేలియా, చైనా, బెల్జియం దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. సౌదీ ఎదుర్కొంటున్న సమస్య భవిష్యత్‌లో మరిన్ని దేశాలకు వ్యాపించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ఎడారి ఇసుక ఎందుకు పనికిరాదు?**

ఎడారిలో కనుచూపు మేరలో ఇసుకే కనిపిస్తుంది. కానీ, అందులో కొంచెం కూడా నిర్మాణాలకు వినియోగించలేం. ఎందుకంటే.. ఎడారి ఇసుక చాలా మృదువుగా ఉంటుంది. అంతేకాకుండా నిరంతరం వీచే గాలుల వల్ల కోతకు గురై.. ఇసుక రేణువులు గుండ్రంగా మారిపోతాయి. ఇలాంటి ఇసుకను సిమెంట్‌తో కలిపినా గట్టితనం రాదు. నిర్మాణాల్లో కరుకుగా, పలకలుగా ఉండే ఇసుకను వినియోగించడం ఉత్తమం. ఇలాంటి ఇసుక సాధారణంగా నదీ గర్భంలోనూ, సరస్సుల్లోనూ, లేదంటే సముద్ర గర్భంలో దొరుకుతుంది. అయితే, సముద్రంలోని ఇసుక లవణాలు కలిగి ఉండటం వల్ల



చాలా మంది నిర్మాణాల్లో వినియోగించేందుకు వెనకడుగు వేస్తుంటారు.

**కీలక ఎగుమతిదారుగా ఆస్ట్రేలియా**

ఓఈసీ (అబ్జర్వేటరీ ఆఫ్ ఎకనామిక్ కాంప్లెక్సిటీ) వరల్డ్ నివేదికల ప్రకారం.. ప్రపంచంలో కీలక ఇసుక ఎగుమతి దేశాల్లో ద్వీపదేశం ఆస్ట్రేలియా నిలిచింది. 2023లో అత్యధికంగా 273 మిలియన్ డాలర్ల విలువైన ఇసుకను విదేశాలకు ఎగుమతి చేసి.. రెండో అతిపెద్ద ఇసుక ఎగుమతిదారు దేశంగా నిలిచింది. తొలి స్థానంలో అమెరికా ఉంది. సౌదీ అరేబియా దాదాపు 140 మిలియన్ డాలర్ల ఇసుకను ఆస్ట్రేలియా నుంచి కొనుగోలు చేసింది. దీనిని ఎర్రసముద్రం, నియోమ్, క్విడ్డియా ప్రాజెక్టులకు వినియోగించింది.

**సౌదీ ఒక్కటే కాదు..!**

కేవలం సౌదీ అరేబియా మాత్రమే ఇసుకను దిగుమతి చేసుకోవడం లేదు. ఆ జాబితాలో యునైటెడ్ ఎమిరేట్స్, ఖతార్ కూడా ఉన్నాయి. ఇటీవల దుబాయ్, అబుదాబి లాంటి నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో భారీ మొత్తంలో ఇసుక కొరత ఏర్పడింది. భవనాలు బలంగా, ఎక్కువకాలం ఉండాలన్న ఉద్దేశంతో నాణ్యమైన ఇసుకను విదేశాల నుంచి దిగుమతి చేసుకొని నిర్మాణాల్లో వినియోగిస్తున్నారు.

**ఇసుక సంక్షోభం.. పెద్ద సమస్యే..!**

ఇసుక సంక్షోభం కేవలం పశ్చిమాసియా దేశాలకే పరిమితం కావడం లేదు. యూఎన్‌ఈపీ నివేదిక ప్రకారం.. ప్రపంచ వ్యాప్తంగా ఏడాదికి 50 బిలియన్ టన్నుల ఇసుకను వినియోగిస్తున్నారు. భారీగా ఇసుక తవ్వకాలు చేపడితే.. కట్టడాలకు వినియోగించే ఇసుక పరిమాణం భవిష్యత్‌లో తగ్గిపోయే అవకాశం ఉంది. దీనినే ఇసుక సంక్షోభంగా నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్య ప్రపంచ దేశాలన్నింటికీ విస్తరించకముందే.. జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు. ఇసుకకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని చెబుతున్నారు. రాళ్లను పిండి చేసి (ఎమ్–శాండ్) కట్టడాల్లో వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

# భారత్-యూకే మధ్య కీలక ట్రేడ్ డీల్

భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ యూకే పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ లండన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో మోదీ భేటీ అయ్యారు. ఈ భేటీలో రెండు దేశాల మధ్య కీలక ట్రేడ్ డీల్ కుదిరింది. భారత్–యూకేల మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై ఇరుదేశాలూ సంతకాలు చేశాయి. ప్రధాని మోదీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇదరుదేశాల వాణిజ్య శాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. కాగా, భారత్–యూకేల మధ్య ఈ వాణిజ్య ఒప్పందం కోసం జరిపిన చర్చలు ముగిసినట్లు ఇరు దేశాలు మే 6న ప్రకటించిన విషయం తెలిసిందే. 2030 నాటికి ఈ రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్యాన్ని 120 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేసేదిగా ఈ ఒప్పందం ఉంది. తోలు, పాదరక్షలు, దుస్తులు వంటి ఉత్పత్తుల ఎగుమతిపై పన్నులను తొలగించాలని, బ్రిటన్ నుండి విస్కీ, కార్ల దిగుమతులను చౌకగా మార్చాలని ఈ వాణిజ్య ఒప్పందంలో పొందుపర్చారు. భారత్–యూకేల ఈ ఒప్పందంలో వస్తువులు, సేవలు, ఆవిష్కరణ, మేధో సంపత్తి హక్కులు తదితర అంశాలను ఇందులో ప్రతిపాదించారు. అంతకు ముందు యూకే పర్యటనపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ పర్యటన చాలా దోహదపడుతుందన్నారు. మన ప్రజలకు శ్రేయస్సు, వృద్ధి ఉద్యోగ సృష్టిని పెంచడంపై దృష్టి ఉంటుందని చెప్పారు. ప్రపంచ పురోగతికి బలమైన భారతదేశం–యూకే స్నేహం చాలా అవసరమని తెలిపారు. ఇక్కడి భారతీయ సమాజం నుంచి లభించిన హృదయపూర్వక స్వాగతం తనను కదిలించిందని వెల్లడించారు. భారతదేశ పురోగతి పట్ల వారి



అభిమానం మక్కువ నిజంగా నా హృదయాన్ని తాకిందని ప్రధాని ట్వీట్ చేశారు. భారత్–బ్రిటన్ సంబంధాల్లో గురువారం చరిత్రాత్మక రోజు అని ప్రకటించారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. చాలా ఏళ్ల కృషి తర్వాత భారత్–బ్రిటన్ మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరగడం సంతోషకరమన్నారు. సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతామని మోదీ చెప్పారు. బ్రిటన్, భారత్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని కూడా మోదీ తెలిపారు. భారత్‌లో త్వరలో ఆరు బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ఇరుదేశాల సేవల రంగం.. ఆర్థిక, సాంకేతిక రంగాలకు ఊతమిస్తుందని మోదీ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా సులభతర వాణిజ్య విధానానికి మరింత ఊతం వచ్చిందని వ్యాఖ్యానించారు. ‘ఇరుదేశాల మధ్య ఉపాధి కల్పన అవకాశాలు విస్తృతం అవుతాయి. భారత్–బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్–2035 లక్ష్యంగా సాగుతున్నాం’ అని మోదీ తెలిపారు.

## దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు



**అమృత్‌సర్:** నార్కో–టెర్రర్ నెట్‌వర్క్‌లను పెంచిపోషిస్తున్న పాకిస్తాన్‌కు భారత భద్రతా బలగాలు షాకిచ్చాయి. పంజాబ్ సరిహద్దుల్లో వరుస ఆపరేషన్లు చేపట్టిన బీఎస్ఎఫ్ పాక్ నుంచి భారత్ వైపు వచ్చిన ఆరు డ్రోన్లను కూల్చేసింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం ఆరు డ్రోన్లను అదుపులోకి తీసుకున్నారు. వాటిల్లో మూడు డ్రోన్లు ఏరియల్ ఫొటోగ్రఫీ,వీడియోల్ని తీసేందుకు ఉపయోగించే డీజీఐ మావిక్ డ్రోన్‌లు కాగా.. మరో మూడు డ్రోన్లలో మూడు పిస్టల్స్,వాటిల్లో బుల్లెట్లను నింపేందుకు వినియోగించే మ్యాగిజైన్‌ను, 1.1 కేజీ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బీఎస్ఎఫ్ విభాగం అధికారికంగా ప్రకటించింది. అమృత్‌సర్ జిల్లాలోని మోధే గ్రామం వద్ద రాత్రి సమయంలో ఐదు డ్రోన్లను బీఎస్ఎఫ్ జవాన్లు టెక్నాలజీ సాయంతో వాటిని కూల్చేశారు. అక్కడ మూడు తుపాకులు, మూడు మ్యాగజైన్లు,హెరాయిన్ ఉన్న నాలుగు ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. టర్న్ టారన్ జిల్లాలోని డాల్ గ్రామం వద్ద పిస్టల్ భాగాలు, మ్యాగజైన్‌ను గుర్తించారు. అటారి గ్రామం వద్ద మరో డ్రోన్‌ను అడ్డుకుని రెండు మ్యాగజైన్లు స్వాధీనం చేసుకున్నారు. భారత భద్రతా బలగాలు చేపట్టిన ఈ ఆపరేషన్లు పాకిస్తాన్ ప్రేరిత నార్కో–టెర్రర్ నెట్‌వర్క్‌లపై గట్టి దెబ్బగా భావిస్తున్నారు. బీఎస్ఫ్, పంజాబ్ పోలీసుల సమన్వయంతో ఈ ఆపరేషన్లు జరిగాయి.కాగా, ఇలాంటి ఘటనలు సరిహద్దు భద్రతను మరింత కఠినంగా చేయాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో 51 మంది మావోయిస్టుల లొంగుబాటు!



**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. నారాయణపూర్, సుక్మా, బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో కలిపి మొత్తం 51 మంది ఆయుధాలు వీడారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం, ప్రభుత్వ పునరావాస విధానం అమలుతో నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపుర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు హతమయ్యారని, 803 మంది అరెస్టు కాగా.. 431 మంది లొంగిపోయారన్నారు.

బీజాపూర్ జిల్లాలో బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది లొంగిపోయారు. వీరిపై రూ.1.15 కోట్ల మేర రివార్డు ఉన్నట్టు ఐజీ వెల్లడించారు. ప్రోత్సాహకంగా వారికి రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేశారు.

కాంకేర్ జిల్లా ఎస్పీ కల్యాణ్ ఎలిసెల ఎదుట 13 మంది లొంగిపోయారు. వీరిలో మిలటరీ కంపెనీ కమాండర్ మంగులు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరిపై రూ.62 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

సుక్మా ఎస్పీ కిరణ్ జవాన్ ఎదుట ఐదుగురు లొంగిపోయారు. వీరిపై రూ.6 లక్షల రివార్డు ఉంది. వారిలో కొంతమంది గతంలో పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.

నారాయణపూర్ ఎస్పీ రాబిన్‌సన్ గుడియా ఎదుట నలుగురు మహిళా మావోయిస్టులు సహా ఎనిమిది మంది లొంగిపోయారు. వీరిలో కమాండర్ కమలేశ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరందరిపై రూ.33 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

## లోయలో పడిన బస్సు.. ఐదుగురు మృతి

**మండీ:** హిమాచల్‌లోని మండీలో ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. హిమాచల్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (హెచ్‌ఆర్‌టీసీ)కు చెందిన బస్సు లోయలో పడి, ఐదుగురు మృతిచెందగా, 20 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులంతా ప్రస్తుతం సర్కాఘాట్ ఆస్పత్రిలో



చికిత్స పొందుతున్నారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నదని తెలుస్తోంది. ఈ దుర్ఘటన హిమాచల్‌లోని మండీకి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న సర్కాఘాట్ సబ్–డివిజన్‌లోని మాసెరాన్ సమీపంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. హెచ్‌ఆర్‌టీసీ బస్సు లోయలో పడిపోవడం హృదయ విదారకమైనదని ఆయన పేర్కొన్నారు. బాధితులకు వెంటనే వైద్యసాయం అందించాలని తాను అధికారులను ఆదేశించానని ఆయన తెలిపారు. ‘ఈ దుఃఖ సమయంలో, మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను’ అని సుఖ్‌విందర్ సింగ్ సుఖు‘ఎక్స్’ పోస్టులో తెలిపారు. పోలీసులు, స్థానిక అధికార యంత్రాంగం రిలీఫ్ ఆపరేషన్లలో చురుకుగా పాల్గొంది.

## ఏమిటీ థాయ్-కంబోడియా వివాదం: ఆగ్నేయాసియాలో యుద్ధ మేఘాలు ఎందుకంటే..?

**ఇంటర్నెట్‌డెస్క్:** సరిహద్దు గొడవలు, ఆలయాలు, మందుపాతరల ఘర్షణలు కలిసి ఇప్పుడు ఆసియాలో రెండు దేశాలను యుద్ధం ముందు నిలిపాయి. థాయ్‌ల్యాండ్–కంబోడియాలు యుద్ధం అంచుకు రావడం గమనార్హం. అసలు ఈ సరిహద్దు వివాదంతోనే థాయ్ ప్రధాని ఏకంగా పదవిని కోల్పోయారు. ఇరు దేశాల మధ్య 508 మైళ్ల సరిహద్దు ఉంది. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. ఇరు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటున్నప్పటికీ.. సరిహద్దులు మాత్రం తరచూ ఘర్షణలతో రగులుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ్ విహార్, ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం ఈ పోరాటం జరుగుతోంది. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహార్ కీలకమైంది. దీనిని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల శిఖరం థాయ్‌ల్యాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌ల్యాండ్ అంగీకరించింది.

# పుట్టుకతో ప్రధాని మోదీ ఓబీసీ కాదు

-మొదటిపేజీ తరువాయి

త్యాగాలు చేసిందని వివరించారు. గురువారం న్యూఢిల్లీలో కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ మోడల్ అంటే ఏమిటో తెలిపేందుకే ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నట్లు తెలిపారు.

భారత్ జోడో యాత్రలో కుల గణనపై రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన సర్వే చేశామన్నారు. దేశానికి ఒక దశ దిశను చూపించేలా ఈ కుల గణన సర్వే చేపట్టామని ఆయన వివరించారు. దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన ప్రక్రియ నిర్వహించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం దిగి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**తెలంగాణలో కుల గణన ఓ చరిత్ర: డిప్యూటీ సీఎం మల్లు**

తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కుల గణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాహుల్ హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన




చేపట్టామని వివరించారు. అందుకు తగ్గట్లుగా ఎవరి జనాభా ఎంత అనేది తేల్చామన్నారు. తెలంగాణలో కుల గణన ఓ చరిత్ర అని ఆయన అభివర్ణించారు. కుల గణనతో దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. దాదాపు 2 లక్షల మంది సిబ్బందితో 50 రోజుల్లో ఈ సర్వే నిర్వహించామని వివరించారు. తెలంగాణ మొత్తాన్ని బ్లాక్‌లుగా విభజించి సర్వే నిర్వహించామని చెప్పారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా కుల గణన సర్వే చేపట్టామని తెలిపారు. 150 ఇళ్లకు ఒక్కో ఎన్యుమరేటర్‌ను నియమించి ఈ సర్వే చేపట్టామని పేర్కొన్నారు. విస్తృత సంప్రదింపులతో కుల గణన సర్వే సాకారం చేశామన్నారు. కుల గణన సర్వేను తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిందని చెప్పారు. అసెంబ్లీ అనుమతితో రిపోర్ట్‌పై నిపుణుల కమిటీ సైతం వేశామని చెప్పారు. నిపుణుల కమిటీ కొన్ని కీలక సూచనలు చేసిందన్నారు. ఈ కమిటీ సూచనలపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

**సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమే ఎజెండాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. అందులోభాగంగా బీసీ కులగణన, బీసీ రిజర్వేషన్ బిల్లు అంశాలపై కాంగ్రెస్ ఎంపీలకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నారు. న్యూఢిల్లీలోకి కొత్త ఏఐసీసీ కార్యాలయం ఇందిరా భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉభయ సభల సభ్యులు హాజరయ్యారు.

తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వివరిస్తున్నారు. అయితే ఈ 42 శాతం రిజర్వేషన్లకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అలాగే ఈ పార్లమెంట్ సమావేశాలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపేలా ఉభయ సభల్లో కాంగ్రెస్ ఎంపీలు ఒత్తిడి చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ అగ్రనేతలతోపాటు కాంగ్రెస్ ఎంపీలంతా దాదాపుగా హాజరయ్యారు. ఇక ఈ రోజు ఉదయం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోపాటు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఈ కుల గణనసర్వే వివరాలను సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

## ఫిన్‌టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు

# ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ

**హైదరాబాద్:** తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఇన్వెస్టోపియా గ్లోబల్' అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన ప్రారంభించి ప్రసంగించారు. భౌగోళికంగా చిన్నదైనా.. ఆశయాలు, ఆచరణలో తెలంగాణ చాలా పెద్దదని అన్నారు. "2024 – 25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది. రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్–జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ – 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్



సిటీ.. ఫిన్‌టెక్, క్లైమేట్–టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయి" అని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

# నాగం.. రాజకీయ సన్యాసం

**మహబూబ్ నగర్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో సీనియర్ మోస్ట్ నాయకుడు నాగం జనార్ధనరెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీలో ఉన్నప్పుడు సీఎం పోస్టు మినహా అన్ని పదవులు అనుభవించిన దిగ్గజం. అలాంటాయన రాజకీయ ప్రస్థానానికి ఫుల్ స్టాప్ పెట్టడానికి డిసైడ్ అయ్యారంట. ఒకప్పుడు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన ఆయన.. తర్వాత పరిణామాలతో తీసుకున్న ఒక్క నిర్ణయంతో అధ:పాతళానికి వెళిపోయారు. నాటి నుండి ఎన్ని ప్రయత్నాలు చేసినా నాగంకు రాజకీయంగా ఏదీ కలిసి రాలేదు. ఇప్పుడు వైరాగ్యంతో రాజకీయాలకు రిటర్మెంట్ ప్రకటించాలని చూస్తున్నారంట.. తన స్థానంలో వారసుడ్ని తీసుకొచ్చేందుకు పొలిటికల్ కోచింగ్ మొదలుపెట్టారంట.. ఇంతకీ నాగం వారసుడు ఎవరు? నాగర్‌కర్నూల్ పేరు చెప్తే గుర్తుకొచ్చే నాగం జనార్ధన్‌రెడ్డి. నాగర్ కర్నూల్ నియోజకవర్గం అంటే నాగం అంటే.. నాగర్ కర్నూల్ అంటే నాగం అన్న రీతిలో, తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక వెలుగు వెలిగారు నాగం జనార్ధనరెడ్డి. అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో నెంబరు టూగా ఉమ్మడి రాష్ట్రంలో గట్టిగానే చక్రం తిప్పారు ఆ సీనియర్ నాయకుడు. సుదీర్ఘకాలం పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా పనిచేసి చరిత్ర ఆయన సొంతం. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడు సార్లు నాగం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడుమంత్రిగా పనిచేసిన నాగం జనార్ధన్ రెడ్డి నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో పట్టు సాదించారు. చంద్రబాబుతో విభేదించి టీడీపీకి రాజీనామా. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా క్యాంపస్లో తనపై దాడి తర్వాత తెలంగాణా కోసం టిడిపి అధినేతతో విభేదించి పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన రాజీనామా ఆమోదింప చేసుకోవడం కోసం అసెంబ్లీలో అప్పట్లో ఆయన చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ఆ క్రమంలో తెలంగాణా నగారా స్థాపించి తెలంగాణా కోసం బలిదానాలు వద్దు కొట్లాడి తెచ్చుకుందామంటూ భరోసా యాత్ర నిర్వహించారు. తిరిగి నాగర్ కర్నూల్ ఉప ఎన్నికల్లో స్వతంత్రుడిగా పోటీ చేసి గెలుపొందారు. తర్వాత తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం బీజేపీలో చేరారు. బీజేపీ ఆయనకు సముచిత ప్రాధాన్యత కల్పించింది. నాగంతో పాటు కుమారుడికి టికెట్ ఇచ్చిన బీజేపీ. నాగం జనార్ధనరెడ్డికి



2014 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ కేటాయించిన బీజేపీ ఆయన కుమారుడు నాగం శశిధర్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. అయితే ఆ ఎన్నికల్లో తండ్రి కొడుకులు ఇద్దరు పరాజయం పాలవ్వడంతో రాజకీయంగా ఆయన పతనం ప్రారంభమైందన్న అభిప్రాయం ఉంది. అయితే తర్వాత బీజేపీలో ఇమడలేక 2018 ఎన్నికల నాటికి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగం జనార్ధన్‌రెడ్డి 2022 డిసెంబరు 10న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితురాలయ్యారు. నాగం జనార్ధన్ రెడ్డి 2023 ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ టికెట్ ఆశించగా, కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అక్టోబరు 31న తెలంగాణ భవన్‌లో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తన స్థానంలో కుమారుడ్ని తీసుకురావడానికి నాగం సన్నాహాలు. వరుసగా తగులుతున్న ఎదురుదెబ్బలతో నాగం జనార్ధనరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పి తన కుమారుడిని తన ప్లేస్‌లోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారంట.. నాగం వారసుడు శశిధర్‌రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేగా ఒకసారి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. దాంతో డైరెక్ట్ ఎమ్మెల్యేగా కాకుండా లోకల్ లెవెల్ లో కుమారుడు పట్టు సాధిస్తే ఎమ్మెల్యేగా గెలవడం సునాయాసంగా అయితుందని నాగం భావిస్తున్నారంట. ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా నాగం శశిధర్ రెడ్డిని రంగాల్లోకి దింపేందుకు గ్రౌండ్ లెవెల్ లో సెట్ చేస్తున్నారట నాగం.. కౌన్సిలర్ గా గెలుపొందితే మున్సిపల్ చైర్మన్‌గా తన కుమారుని కూర్చోబెట్టడం ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారంట.. నాగర్ కర్నూల్ మున్సిపల్ పీఠం చేజిక్కించుకోవడానికే ఈసారి గులాబీ పార్టీ తరఫున మున్సిపల్ ఎలక్షన్స్ భారం అంతా నాగం జనార్ధన్ రెడ్డే చూసుకుంటున్నారంట. మర్రి జనార్ధన్‌రెడ్డితో అండర్ స్టాండింగ్‌కు వచ్చిన నాగం. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పోటీ చేశారు.. ఆయన స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు.. అనంతరం నియోజకవర్గంలో పర్యటనలు, పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా ఉంటున్నారు.. వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల వరకు తన వ్యాపారాలపై దృష్టి పెట్టాలని ఫిక్స్ అయ్యారంట.. ఆ క్రమంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున అభ్యర్థులను దింపేందుకు నాగం ,మర్రి ఇద్దరు ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చారంటున్నారు. నాగర్ కర్నూల్ లో ఉన్న 24 వార్డులో సగం టికెట్ల మర్రి జనార్ధన్ రెడ్డి అనుచరులకు , సగం నాగం జనార్ధన్ రెడ్డి అనుచరులకు ఇచ్చేలా అగ్రిమెంట్ కుదుర్చుకున్నారం

## రాష్ట్రంలో భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని చెప్పారు.

**గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు**

ముఖ్యంగా భారీ వర్షాల ప్రభావం ములుగుజిల్లా, మహబూబాబాద్ జిల్లాలపై కనిపిస్తోంది. ములుగు జిల్లాలోని ఒక్క వెంకటాపురం మండలంలోనే ఏకంగా 30 గంటల్లో 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.వెంకటాపురం, యాకన్నగూడెం వద్ద వాగు ఉధృతికి తాత్కాలికంగా రాళ్ల వాగుపై ఏర్పాటు చేసుకున్న రోడ్డు కొట్టుకుపోవడంతో భద్రాచలం , ములుగు జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తప్పని సరి పరిస్థితి?లో భద్రాచలం వెళ్లాల్సిన వారిని ఏటూరు నాగారం, మణుగూరు మీదుగా భద్రాచలం పంపుతున్నారు. ఇదిలా ఉంటే భారీ వర్షాల ప్రభావంతో వెంకటాపురం, మల్లాపురం గ్రామాల మధ్య ఉన్న వంతెన పూర్తిగా మునిగిపోవడంతో మల్లాపురం, రాచపల్లి, కర్రివాగు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇదిలా ఉంటే మహబూబాబాద్ జిల్లాలో మున్నేరు వాగు, పాకాల వాగులు ఉప్పొంగుతున్నాయి. కొత్తగూడెం మండలంలోని గాదేవాగు, గుంజేడుతోపు, గూర్కాపల్లి వాగు , కొత్తపల్లి వాగులు ఉప్పొంగుతున్నాయి. దీంతో ఆదిలక్ష్మీపురం,తిమ్మాపురం ,ముంద్రాయి గూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గార్ల రాంపూర్ వద్ద మున్నేరు వాగు రోడ్లను ముంచెత్తి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాంపురం, గ్రాండాతి మడుగు, మధ్యవంచ, కొత్త తాండా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. తెలంగాణవ్యాప్తంగా దంచికొడుతున్న వార్షాల ప్రభావం ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, పాతవరంగల్, నిజామాబాద్, నల్గొండ జిల్లాలను అతలాకుతలం చేస్తోంది. భారీ వర్షాల ప్రభావంతో ములుగు జిల్లా మంగపేటలో 30 ఇళ్లు మునిగిపోయాయి. మంగపేట, ఏటూరినాగరం, గోవిందరావుపేట మండలాల్లో 20 సెంటిమీటర్లకు తక్కువ కాకుండా వర్షపాతం నమోదవుతోంది. మంగపేట మండలోని మల్లూరు అత్తచెరువుకు గండిపడటంతో చెరువు పరిసర ప్రాంతాల్లో 40కిపైగా ఇళ్లు మునిగిపోయాయి. మహబూబాబాద్ జిల్లాలోని మానేరువాగు ఉప్పొంగడంతో ఏకంగా 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ గ్రామాల నుంచి ప్రతీ నిత్యం 6వేల మందికిపైగా మానేరు వాగు మీదుగా ప్రయాణం చేస్తుంటారు. ఇప్పుడు ఇళ్లు దాటి బయటకు రాలేని పరిస్థితి ఈ గ్రామాల్లో నెలకొంది. ఇదిలా ఉంటే తెలంగాణలో ఇతర జిల్లాల పరిస్థితి కూడా దారుణంగా మారింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. అత్యవసర సమయంలో కూడా అంబులెన్స్‌లు రోడ్లపై నడిపే పరిస్థితిలేదు. నగరంలోని రోడ్లపై నడవాలంటే మునిగేపోయేంతలా ఉంది. రోడ్ల ప్రక్కన ఉన్న ఇళ్లలోని సామాన్లు వరదలో కొట్టుకుపోయాయి.వర్షాలు మరో మూడు రోజులు కొనసాగుతుండటంతో ఉత్తర ఈశాన్య జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.ఆయా జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు ముంపు ప్రాంతాలలో పర్యటించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ములుగు జిల్లాలో పర్యటించిన మంత్రి సీతక్క, వాగులు పొంగుతున్న ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాలలో మంత్రులు పర్యటించి పరిస్థితి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఇదిలా ఉంటే గూడురులోని భీమునిపాదం, భయ్యారంలోని జలధార జలపాతం వద్ద పర్యాటకులను ఆకట్టుకునేలా జలపాతం ఉప్పొంగడంతో సందడి వాతావరం నెలకొంది.

## మాజీ మంత్రి మల్లారెడ్డికి బిగ్ షాక్.. పోలీసుల నోటీసులు

**మేడ్చల్:** కొంపల్లిలో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి కుమారుడు సీహెచ్ భద్రారెడ్డి రాజభవనంపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులు ఇవాళ (గురువారం, జులై24) సోదాలు నిర్వహించినట్లు వదంతులు గుప్పుమన్నాయి. మల్లారెడ్డి హాస్పిటల్స్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను పరిశీలించినట్లు ప్రచారం జరిగింది. అనుమానాస్పదంగా భారీ స్థాయిలో నగదు లావాదేవీలు జరగడంతో ఐటీ అధికారులు సోదాలు చేశారనే పుకార్లు వచ్చాయి. ఈ మేరకు మల్లారెడ్డి హాస్పిటల్ చైర్మన్ భద్రారెడ్డి నివాసంలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఆన్‌లైన్, నగదు రూపంలో ఇటీవల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి భద్రారెడ్డి, కుటుంబ సభ్యులను ఐటీ అధికారులు ప్రశ్నించారని వదంతులు వచ్చాయి. ఈ సోదాల్లో ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, వారిని ఇంట్లోనే ఉండాలని సూచించినట్లు పుకార్లు వ్యాపించాయి. కాగా గతంలోనూ ఐటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు మల్లారెడ్డి కుటుంబానికి సంబంధించిన ఆస్తులపై సోదాలు నిర్వహించి లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకున్నారని వదంతులు వ్యాపించాయి. ముఖ్యంగా రెండ్రోజుల క్రితం భద్రారెడ్డి భార్య ప్రీతిరెడ్డి.. హైదరాబాద్‌లో బీజేపీ నాయకులను కలిశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆమె సహచరులు, బీజేపీ నాయకులు చిత్రీకరించిన బ్యానర్లను కూడా ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలని ప్రీతిరెడ్డి కలిసిన క్రమంలో ఐటీ సోదాలు అని వదంతులు వ్యాపించడం చర్చనీయాంశంగా మారింది. మల్లారెడ్డి సంస్థలపై ఐటీ సోదాల జరిగాయని ప్రచారం జరగడంపై ఆయన కోడలు ప్రీతిరెడ్డి క్లారిటీ ఇచ్చారు. కాళోజీ యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదుతో వరంగల్ పోలీసులు ఇక్కడకి వచ్చారని ప్రీతిరెడ్డి తెలిపారు.

మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఏమన్నారంటే..

మల్లారెడ్డి సంస్థలపై ఐటీ సోదాలు జరిగాయని ప్రచారం జరగడంపై మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి స్పందించారు. ఐటీ అధికారులు తమ ఇళ్లపై సోదాలు చేస్తున్నారనే విషయంలో వాస్తవం లేదని చెప్పుకొచ్చారు. 2022లో పీజీ సీట్ల విషయంలో కాళోజీ యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదుతో వరంగల్ పోలీసులు ఇక్కడికి వచ్చారని తెలిపారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా నోటీసులు అందజేశారని తెలిపారు. ఉదయం 6 గంటలకు అధికారులు రావడంతో ఐటీ అధికారులుగా కొందరు ప్రచారం చేస్తున్నారని ఇందులో వాస్తవం లేదని మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి పేర్కొన్నారు.

## పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి: మంత్రి సీతక్క

-మొదటిపేజీ తరువాయి

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూకి సెర్ప్ సీఈవో దివ్యా, దేవరాజన్, డైరెక్టర్ గోపీ, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. పేదరిక నిర్మూలన కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు ఇస్తున్నామని వెల్లడించారు. ప్రమాద బీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు మంత్రి సీతక్క. 15 సంవత్సరాల వయస్సు నుంచే మహిళా సంఘాల్లో సభ్యులుగా అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం బాగుపడుతుందని ఉద్ఘాటించారు. ఆర్టీసీలో 200 కోట్ల మహిళా ప్రయాణాలు జరిగాయంటే.. మహిళలకు ఫ్రీ బస్సు బాగా ఉపయోగపడుతోందని స్పష్టం చేశారు. మహిళలు ఫ్రీ బస్సు ఎక్కడమే కాదని.. మహిళలను బస్సు ఓనర్లను చేసింది తమ ప్రభుత్వమేనని ఉద్ఘాటించారు. పేదరికం తగ్గించకపోతే సమాజంలో అంతరాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు మంత్రి సీతక్క. నిజమైన లబ్ధిదారులకు పింఛన్లు చేరే విధంగా అధికారులు కఠిన నిబంధనలు అమలు చేయాలని సూచించారు. అనర్హులు పెన్షన్ తీసుకుంటే పేదవారికి అన్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు. సాంకేతిక కారణాలతో పింఛన్లు ఆలస్యం అయితే ముందే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫేషియల్ రికగ్రిజేషన్ ద్వారా అర్హులకే పింఛన్లు అందుతోందని స్పష్టం చేశారు. ప్రతీ నెల రూ.1000 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. పిల్లలు వదిలేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షనే చేయూత అని.. అదే వారి ధైర్యమని ఉద్ఘాటించారు. ఈ క్రెడిట్ అంతా ఐఏఎస్ దివ్యాకే దక్కుతుందని... అలాగే ప్రతీ అధికారి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అధికారులూ పెన్షనర్ల కష్ట సుఖాలు తెలుసుకోవాలని..మానవ సేవే మాధవ సేవ అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## సంపాదకీయం

# పుస్తకాలయాలే ఆయన లోకం...

పుట్టడం, గిట్టడం సహజం. జీవించినంతలో సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం మానవ ధర్మం. కొంతమంది నిలిచిపోతారు అలాంటి వాటిలో... అయ్యంకి వెంకట రమణయ్య మాత్రమే తమ జీవితంలో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేసి తమ జీవితాన్నే ఫణంగా పెట్టి మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా ముఖ్యులు, గ్రంథాలయోద్యమం అనగానే గుర్తుకు వచ్చే పేరు ఆయనదే. "పుస్తకాలే ప్రాణంగా...పుస్తకాలయాలే లోకం"గా జీవించిన వ్యక్తి. గ్రంథాలయోద్యమ పితా మహుడుగా, జీవితాంతం గ్రంథాలయాల – అభివృద్ధి కోసం, అద్వితీయంగా, అనన్యంగా, అహర్నిశలూ, బహుముఖ స్థాపనకు తోడ్పడ్డాడు. సేవలందించిన గొప్ప వ్యక్తి అయ్యంకి. అయ్యంకి వెంకట రమణయ్య (1890–1979) గ్రంథాలయోద్యమ కారుడు, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులు, పత్రికా సంపాదకులు. గ్రంథాలయ సర్వస్వము అనే పత్రికను నిర్వహించారు. ఆయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి సల్పి గ్రంథాలయ పితా మహుడుగా పేరు గాంచారు. ఆయన తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా 6 అనపర్తి నియోజక వర్గంలోని బిక్కవోలు మండంలో గల కొంకుదురు గ్రామంలో 1890 జూలై 24న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు వెంకటరత్నం, మంగమాంబ. తండ్రి వెంకతరత్నం గారు నీటిపారుదల 9 శాఖలో ఉద్యోగి. 1907లో ప్రముఖ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు బిపిన్ చంద్రపాల్ రాజమండ్రి లో భారత స్వాతంత్ర్య సమరంలో యువకులు పాల్గొనాలని ఇచ్చిన ఉత్తేజ పూరితమైన ఉపన్యాసాలు విని, చదువుకు స్వస్తి చెప్పి దేశ సేవకు జీవితాన్ని అంకితం చెయ్యటానికి 'రక్షాబంధనం 'కట్టుకొన్నారు. దేశంలోని పలు సమస్యలకు ముఖ్యకారణం అవిద్య, అజ్ఞానం అని గ్రహించి, అందరినీ విద్యా వంతులుగా, జ్ఞాన వంతులుగా చెయ్యాలని అందుకు గ్రంథాలయాల వ్యాప్తి అవసరమని భావించి ఆ ఉద్యమ వ్యాప్తికి కంకణం కట్టుకొన్నారు. 1910 లో బందరులో "ఆంధ్ర సాహిత్య పత్రిక"ను స్థాపించి, గురజాడ, రాయప్రోలు, శ్రీశ్రీ రచనలను ప్రచురించి, ప్రజలను చైతన్య వంతం చేశారు. 1914లో ప్రథమ ఆంధ్ర రాష్ట్ర గ్రంథ భాండాగార ప్రతినిధుల మహాసభలను విజయ వాడలో నిర్వహించారు. 1919, నవంబరు–14న, చెన్నైలో తొలి "అఖిల భారత పౌర గ్రంథాలయం" నుండి, ను స్థాపించి, మొదటి మహా సభను నిర్వహించారు. అలాగే 'గ్రంథాలయ సర్వస్వం' (త్రైమాసిక), 'ఇండియన్ లైబ్రరీ జర్నల్', 'కొరడా', 'ప్రకృతి', 'ది ఇండియన్ నేచురోపతి', 'సహకారం', 'దివ్యజ్ఞాన దీపిక' వంటి పత్రికలను కూడా నడిపారు. 1911లో విజయవాడలో రామమోహన గ్రంథాలయ విజయవాడలో ఆంధ్రదేశ గ్రంథ భాండాగార, ప్రతినిధుల గ్రంథాలయ మహా సభలు జరిపి భారత దేశంలో తొలిసారిగా గ్రంథాలయ సంఘాన్ని, 1915లో సంఘ పక్షాన గ్రంథాలయ సర్వస్వం పత్రికను స్థాపించడానికి తోడ్పడ్డారు. 1919లో అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘాన్ని స్థాపించి, 1924లో ఆ సంఘ పక్షాన ఇండియన్ లైబ్రరీ జర్నల్ అనే ఆంగ్ల పత్రికను ప్రారంభించారు. 1934 – 1948 మధ్యకాలంలో గ్రంథాలయ యాత్రలను అపూర్వమైన స్థాయిలో పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో కార్యదర్శులు నిర్వహించారు. వీరి మూలంగా వందల సంఖ్యలో కొత్త గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. మూసి వేసినవి పునరుద్ధరించ బడ్డాయి. 1920, 1934లలో గ్రంథాలయ కార్యదర్శులకు శిక్షణ తరగతులు. నిర్వహించారు. ఆంధ్రదేశంలోని ప్రతి గ్రామం పర్యటించారు. అయ్యంకి అయ్యంకి వెంకట రమణయ్య, దేశంలో పూర్తిస్థాయిలో గ్రంథాలయాలను నెలకొల్పిన వ్యక్తిగా పేరు గడించారు. ఆంధ్రభాషాభివర్ధినీ మండలి, ఆంధ్రపరిషత్తు, కళాపీఠము, దివ్యజ్ఞాన చంద్రికామండలి అనే గ్రంథమాలలను స్థాపించి అనేక ఉత్తమ రచనలను తెలుగు పాఠకులకు అందించారు. గ్రంథాలయోద్యమంలో ఆయన సేవలను గుర్తించి, ఆయన సప్తతి మూత్సవ సందర్భంగా, గుడివాడలో 'సరస్వతీ సామ్రాజ్య ప్రతిష్టాపనాచార్య' బిరుదుతో సత్కరించారు. 1919లో అఖిల భారత పౌర గ్రంథాలయ సంఘాన్ని స్థాపించిన రోజును భారత గ్రంథాలయ సంస్థ గుర్తించి నేషనల్ లైబ్రరీ డే (జాతీయ గ్రంథాలయ వారోత్సవ దినం)"గా దేశమంతటా 1968 నుంచి ప్రతి సంవత్సరం జాతీయ గ్రంథాలయ 1968 జరుపుకొను చున్నారు. ఆయన అనేక గ్రంథాలయ యాత్రలను నిర్వహించి, 'ప్రజా గ్రంథాలయమే ప్రజల విశ్వవిద్యాలయం" అని చాటి చెప్పారు. భారత ప్రభుత్వం ఆయన గ్రంథాలయ సేవలకు స్పందించి 1972 లో' 'పద్మశ్రీ'తో గౌరవించింది. గ్రంథాలయ పితామహ, గ్రంథాలయోద్ధారక గ్రంథాలయ విశారద, సరస్వతీ సామ్రాజ్య ప్రతిష్టాపనాచార్య, సరస్వతీ రమారమణ, గ్రంథాలయ విశారద వంటి బిరుదులు అందుకున్నారు. 1977లో ప్రొఫెసర్ కౌలా అంతర్జాతీయ స్వర్ణపతకం పొందారు. ఆంధ్రవిశ్వ కళాపరిషత్తు గ్రంథాలయ శాస్త్ర పరీక్షలో ఉత్తమ విద్యార్థికి అయన పేరుతో స్వర్ణ పతకం ఇస్తున్నది. 1979లో అయ్యంకి లైబ్రరీ కమిటీ ఏర్పడి ప్రతి సంవత్సరం ఉ త్తమ గ్రంథాలయ కార్యకర్తను సత్కరిస్తోంది. ఆయన తండ్రి వెంకట రత్నం అయ్యంకిలో శ్రీ గంగా పర్వత, వర్ధనీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. వెంకట రమణయ్య 1979, మార్చి 7న మరణించారు.

# పరమ పవిత్రం... శ్రావణ మాసం



చైత్రాది మాస గణనలో శ్రావణం, అయిదవది ఉత్కృష్టమైనది. విష్ణుమూర్తి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం. ఈ నక్షత్ర యుక్త పూర్ణిమ కలది కావటం చేత ఈ మాసానికి శ్రవణము అనే పేరు వచ్చింది. శ్రీకృష్ణ భగవానుడు పుట్టిన మాసమిది హయగ్రీవ ఉత్పత్తి కూడా ఈ మాసంలోనే. గరుడుడు అమృత భాండాన్ని ఈ మాసంలోనే సాధించాడు. "వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే, జగత: పితరం వందే పార్వతీ పరమేశ్వరం "అని మహాకవి కాళిదాసు వాగర్థముల జ్ఞానానికై పార్వతీ పరమేశ్వరులను ప్రార్థించాడు. వాగర్థములవలె కూడియున్న పార్వతీ పరమేశ్వరులు జగజ్జననీ జనకులు. ఈశానాం సర్వ విజ్ఞానం. ఎల్లవిద్యలకు ఈశ్వరుడు పార్వతీ పతియే. అందుకే వేదం 'ప్రథమో దైవ్యో భిషక్' అని స్తుతిస్తున్నది. "అంత్యజో విధిమోనిపివా మూరో?వా, పండితోవా, పంచాక్షరీం జపేన్నిష్టో ముచ్యతే పాప పంజరాత్ " అని శివపురాణం తెలుపుతున్నది. పూజా సంస్కారాలు తెలియని వారునూ, వేదం తెలియని వారైననూ, మూరు?లూ, పండితులూ ఎవరైననూ, ఓం నమఃశివాయ అని పంచాక్షరీ జపం పఠిస్తే, సర్వపాపాలూ, కష్టాలూ, దు:ఖాలూ పటాపంచల వుతాయని శివపురాణం స్పష్టం చేస్తున్నది. "నభోమా సేతుయో మర్త్య: లింగం శైవం సమర్చయేత్, పశ్యేద్యా పూజితం దేవం, సాయుజ్యం సోనిధి గచ్ఛతి". లోకేశ్వరుడు, అభయంకరుడైన శంకరుని శ్రావణమాసం అందునా ప్రత్యేకించి, సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో పూజిస్తే శివసాయుజ్యం పొందగలని పురాణాలు విశదీకరిస్తున్నాయి. న్యాసము అనగా ఐక్యము చేసుకోవడం. పూజకు పూర్వం రుద్రుడిని, లింగంలో నిలుపుకుని, తాను రుద్రుడై, ఆ రుద్రుడిని అభిషే కించాలి. అందులకై మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో, కనీసం శ్రావణ సోమ వారమైనా శివుని పూజించి, నిరాహారం, ఉపవాసం లేక ఏకభుక్తం చేయాలి. చంద్రమా మనసో జాతః అంటే చంద్రుడు మనస్సుకు కారకుడు. శివుడి తలపైన నెలవంక ఉంటుంది. సోమవారాలు చంద్రునికి సంబంధించిన పాలు, బియ్యం, తెల్లని వస్త్రాలు దానం చేయడం వల్ల చిత్త చాంచల్యం నుంచి బయట పడ గలుగుతారు. మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. బుద్ధిలో విశ్లేణశక్తి పెరుగు తుంది.

"సోమవారం వ్రతం కార్యం, శ్రావణీవై యధావిధి, శక్తేన్ పోషణం కార్యం, అధవా నిశి భోజనం". "సోమవారే చతుర్దశ్యాం, కృష్ణపక్షే విశేషిత:, శ్రావణే పూజయేర్లింగం, శ్రేయోర్థ" రాఘవార్చితం". ద్వాదశ మాసాల్లో శ్రావణం అత్యంత శ్రేష్ఠమైన పవిత్ర మాసం. వేసవి తాపంతోనున్న జీవకోటికి వర్షాలతో సేద తీరి ప్రాణం లేచి వస్తుంది. పాడి పంటలు, కూరగాయలు సమృద్ధియై పుష్పాలు, వృక్షాలు పచ్చదనంతో కళకళలాడుతూ, వింతశోభలు కూర్చుకుంటాయి. ఈకాలంలో. పూజాక్రతువులకు, దానధర్మాలకు, దాతలకు, భోక్తలకు అనువైన మాసమిది. సృష్టి, స్థితి, లయకారులైన జగజ్జననీ జనకులు పార్వతీ పరమేశ్వరులు ఈపరమపవిత్ర మాసంలోనే సృష్టికార్యాన్ని ప్రారంభించారని పెద్దల ఉవాచ. మానవ దంపతులుకూడా శ్రావణ మాసాన్ని శుభ దినాలుగా ఎంచుకుంటారు. అంతేగాక శ్రావణ మాసంలో, హిందూ పండుగలు అధికంగా ఉంటాయి. వారానికి ఉన్న ఏడు రోజులలో మాఘ మాసంలో ఆదివారాలు, కార్తీకమాసంలో సోమవారాలు, మార్గశిర మాసంలో లక్ష్మీ వారాలు మహిమాన్వితాలుగా ఉన్నాయి. ఆది, సోమ లక్ష్మీ వారాలు పోతే, ఇక మిగిలిన నాలుగు వారాల్లో మూడు వారాలు ఒక్క శ్రావణ మాసంలోనే మహత్తు కలవిగా ఎంచ బడుతున్నాయి. శ్రావణ మాసంలో శని వారాలు, మంగళ వారాలు, శుక్ర వారాలు ఎక్కువ నియమ నిష్టలను కోరేవిగా ఉన్నాయి. శ్రావణ సోమవారం శివారాధన, శ్రావణ మంగళవారం – గౌరీ పూజ, శుక్రవారం – వరలక్ష్మీ వ్రతం, శనివారం – విష్ణు పూజ, నాగుల చవితి, నాగపంచమి, గరుడ పంచమి, శ్రీకృష్ణ జన్మాష్ఠమి, పుత్రదైకాదశి, ఉపాకర్మ (యజ్ఞోపవీత ధారణం), రాఖీ పండుగ, హయగ్రీవ జయంతి, అజైకాదశి, పొలాల అమావాస్య, మొదలగు పండుగలు ఉండే శ్రావణమాసం లక్ష్మీపార్వతులకేగాక, హిందువులకు అత్యంత ఇష్టదాయకం. ప్రధానంగా ఈ మాసంలో మహిళలకు వరలక్ష్మీ వ్రతం, నూతన వివాహిత యువతులకు మంగళ గౌరీ వ్రతం ఆచరించే సాంప్రదాయం ఉంది. శ్రావణం దేవుడికి, భక్తుడికి అనుసంధానం కావించే మాసం. జలప్రియుడైన గంగాధరునికి దోసెడు నీటితో అభిషేకించి, పిడికెడు భస్మం పూసి, ఒకే ఒక్క మారేడు పత్రం సమర్పించి, కైమోడ్పులిడితే సంతుష్టుడై సర్వ భోగాలను సమకూర్చగలడని ప్రతీతి. బోలా శంకరుడు జల (గంగా) ప్రియుడు. ఈ నెల శుక్ర వారంతో శ్రావణ మాసారంభం కానుండగా, నెల రోజులపాటు వివిధ ఆలయాలలో, శివ పంచాయతనాలలో, ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వ హించ నున్నారు. శివాలయాలలో అనునిత్యం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సకృతావర్తన రుద్రాభిషేకాలు అష్టోత్తరాలు, లలిత సహస్రనామాలు పారాయణ కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. శ్రావణ, భాద్రపద మాసాలు వర్షాకాలం. ఈ కాలంలో వర్షాలు పడతాయి. అన్ని రకాల ఆహార పదార్థాలు తినకుండా జాగ్రత్త వహించాలి. శరీరంలో వేడి పుట్టించే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.

# సంతానలేమి సమస్యకు ఐవిఎఫ్ ప్రక్రియ వరం!



ప్రపంచంలోని తొలి ఐవిఎఫ్ బేబీకి నేడు 47 ఏండ్లు పూర్తి అవుతున్నాయి. 25 జూలై 1978న ఇంగ్లాండ్‌లో ప్రపంచంలోనే తొలి 'ఐవిఎఫ్ (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) బేబీ' అయిన "లూయిస్ బ్రౌన్" పుట్టి, సంతానలేమి సమస్యలు అనుభవిస్తున్న దంపతులకు ఒక నూతన శాస్త్రీయ ప్రక్రియకు ద్వారాలు తెరిచింది. నోబెల్ బహుమతి గ్రహీత "డా: రాబర్ట్ ఎడ్వర్డ్స్ తో కలిసి "డా: ప్యాట్రిక్ స్టెప్‌టో" అను శాస్త్రవేత్త ఈ వినూత్న సంతాన సాఫల్య ఐవిఎఫ్ అనబడే మార్గాన్ని కనుగొనడం జరిగింది. ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం వేదికగా ఈ వినుత్న సంతాన సాఫల్య ప్రక్రియను కనుగొన్న ఎంబ్రియాలజిస్టులను (పిండ శాస్త్రవేత్తలు) గుర్తు చేసుకోవడం, ఇదే వైద్య విధానాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ, సంతానలేమి సమస్యకు తగిన పరిష్కారాలు చూపుతున్న ఎంబ్రియాలజిస్ట్ వైద్యులను సన్మానించుకోవడంతో పాటు ఈ సరి కొత్త పునరుత్పత్తి వైద్య సేవలను ప్రశంసించడం జరుగుతుంది. 2025 ప్రపంచ ఐవిఎఫ్ దినం ఇతివృత్తంగా "సైన్స్ ఆఫ్ లేఫ్, ఎథిక్స్, ఇన్నొవేషన్, అండ్ హోప్" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. 'ఐవిఎఫ్' అనగా 'ఇన్ విట్రో ఫర్టిలైజేషన్' అని అర్థం. 'ఇన్ విట్రో' అనగా 'ఒక గ్లాసులో' అని లేదా 'శరీరం బయట' లేదా 'ప్రయోగశాల'లో అని అర్థం చేసుకోవాలి. 'ఫర్టిలైజేషన్' అనగా 'ఫలదీకరణం' అని అర్థం. సాధారణంగా స్త్రీ గర్భంలోని ఎగ్స్ లేదా ఓవరీస్ (అండాశయం)తో పురుషుడి శుక్ర కణాలు లేదా స్పెర్మ్ కలిసి ఫరదీకరణం చెంది పిండం లేదా ఎంబ్రియో ఏర్పడడం వల్ల మహిళ గర్భధారణ జరుగుతుంది. స్త్రీ గర్భంలో జరగాల్సిన ఈ ఫలదీకరణాన్ని శరీరం వెలుపల ప్రయోగశాలలో చేయడాన్ని ఐలిఎఫ్ సంతాన సాఫల్య ప్రయోగ ప్రక్రియ అంటాం. ఎంబ్రియాలజిస్టులు అను శాస్త్రవేత్తలు సంతాన సాఫల్యం కోరుకునే దంపతులకు చెందిన ఆరోగ్యకరమైన శుక్ర కణాలు, ఎగ్స్ లేదా అండాశయం, ఎంబ్రియో లేదా పిండాలను జాగ్రత్తగా చూసుకుంటూ ఐవిఎఫ్ విధానంలో పిల్లల్ని కనడానికి ఆయా దంపతులకు వైద్య సలహాలు ఇవ్వడం జరుగుతుంది. నిజానికి ఎంబ్రియాలజిస్టులు తమ చేతుల్లో మరో శిశువుకు ప్రాణం పోస్తూ, ఐవిఎఫ్ ప్రక్రియలో సంతానం కలగడానికి కొత్త మార్గాన్ని విజయవంతంగా పూర్తి చేస్తారు. ఒకనాడు కొద్ది మంది దంపతులకు పలు కారణాల వల్ల సంతాన భాగ్యం ఉండేది కాదు. అలా సంతానం పొందలేని మహిళల్ని పౌర సమాజం 'గొడ్రాలా' అంటూ చిన్న చూపు చూసే ఆచారం నేటికీ గ్రామీణంలో కొనసాగుతున్నది. స్త్రీలతో పురుషుల పలు రుగ్మతల వల్ల సంతానలేమి సమస్యలు వస్తున్నప్పటికీ సంతానలేమి సమస్య స్త్రీ వల్ల మాత్రమే జరుగుతుందనే మూఢాచారం నేటికీ వాడవాడల్లో కనిపిస్తున్నది. 25 జూలై 1978న ప్రారంభమైన ఐవిఎఫ్ ప్రక్రియ నేడు విశ్వవ్యాప్తంగా అభాగ్య దంపతుల పాలిట వరంగా మారి, నేటి వరకు దాదాపు 8 మిలియన్ల శిశువుల జననాలకు కారణంగా సగర్వంగా నిలుస్తున్నది. సగటున ప్రతి ఆరుగురు దంపతుల్లో ఒక్కరికి సంతానాలేమి సమస్య బయట పడుతున్నది. సంతానం లేని దంపతుల వేదన వర్ణనాతీతం. సాధారణ పద్ధతుల్లో సంతానం కలగని దంపతులను ఎంపిక చేసుకొని వ్యంధ్యత్వం లేదా ఇన్‌ఫెర్టిలిటీ సమస్యలకు పలు మార్గాల్లో చికిత్సలు చేస్తూ వారి అంగీకారం మేరకు ఐవిఎఫ్ పద్ధతిలో ప్రయోగశాలలో ఫలదీకరణ ప్రక్రియను పూర్తి చేసి స్త్రీ గర్భంలోకి పిండాన్ని లేదా ఎంబ్రియోను చేర్చి, నవమా సాలు మోసిన తల్లి శిశువుకు జన్మను ఇస్తూ, ఆ కుటుంబంలోశాశ్వత సంతోష తోరణాలను కడుతుంది. పురుషుల్లో తక్కువ శుక్ర కణాలు (స్పెర్మ్ కౌంట్) ఉండడం, శుక్ర కణాల మొబిలిటీ తక్కువగా ఉండడం, వెరికోసిల్, హార్మోన్ల అసమతుల్యత లేదా ఇంబ్యాలెన్స్, జన్యు రుగ్మతల వల్ల సంతానలేమి మసమస్య రావచ్చు. స్త్రీల్లో పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఓఎస్), ఎండోమెట్రియాసిస్, గొట్టంలా మూసుకుపోవడం లేదా బ్లాక్డ్ ట్యూబ్స్, ఒవ్యులేషన్ రుగ్మతలు, వయస్సు, హార్మోనల్ సమస్యల వల్ల మహిళలకు సంతానం కలగక పోవచ్చు. కొన్ని సందర్భాల్లో దంపతులు ఇద్దరి జీవనశైలి కూడా సంతానలేమి సమస్యలకు దారితీయవచ్చు. పొగ తాగడం, ఆల్కహాల్ అతిగా సేవించడం, స్థూలకాయం, మానసిక ఒత్తిడి, పర్యావరణ టాక్సిన్స్‌కు గురి కావడం లాంటివి కూడా సంతానం కలగక పోవడానికి కారణాలుగా నిలుస్తున్నాయి. దంపతుల మానసిక ఒత్తిడిని తగ్గించే టెక్నిక్స్ పాటించడం, తగిన వయస్సులో సంతానం కనడం, పునరుత్పత్తి సమస్యలను ముందస్తు గుర్తించడం, ఆరోగ్యకర పోషకాహారం తీసుకోవడం, బరువును నియంత్రించుకోవడం, పొగ తాగడాన్ని మూనుకోవడం, పరిమితుల్లో ఆల్కహాల్‌ను సేవించడం లాంటి ముందు జాగ్రత్తలతో సంతానలేమి సమస్యల నుంచి బయట పడవచ్చు. ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం వేదికగా స్వచ్ఛంద సంస్థలు, సంతానోత్పత్తి పట్ల అవగాహనలు పెంచడం, ప్రజారోగ్య వ్యవస్థలు సమయాను కూలంగా సంతానోత్పత్తి పట్ల అవగాహన కల్పించడం, ఉచిత సంతానోత్పత్తి శిభిరాలు ఏర్పాటు చేయడం, వర్చువల్ వర్క్‌షాప్స్ నిర్వహించడం, సంతాన సాఫల్య వైద్యులను సన్మానించుకోవడం, ఐవిఎఫ్ చుట్టు అల్లుకొని ఉన్న అపోహలను తొలగించడం లాంటి కార్యక్రమాలను సమర్థవం తంగా నిర్వహించడానికి ప్రయత్నాలు జరగాలి. ప్రతి జంట సంతానాన్ని పొంది ఇల్లంతా సంబరాల స్వర్గంగా మారాలి.

# బెల్లంపల్లిలోని అడ్డా కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**గత కొన్ని రోజులుగా పెండింగ్ లో ఉన్న బెనిఫిట్స్ వెంటనే వచ్చేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి..**

**ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**



**బెల్లంపల్లి,జులై 24(సూర్యరేఖ)** బెల్లంపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా డెత్, మ్యారేజ్,డీలవరీ,ఫైల్ మీద ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు అంధకా నిరు పేదలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.అదేవిధంగా లేబర్ కార్డుల వల్ల కూలి పనిచేసుకొనే వారికి ఎన్నో బెనిఫిట్స్ ఉన్నాయని ఆ బెనిఫిట్స్ కోసం ఏరోజు కూడ అవగాహన సదస్సులు నిర్వహించడం లేదని అన్నారు. అవగాహన సదస్సులు నిర్వహించి లేబర్ కార్డుల వల్ల వచ్చే లాభాలను ప్రజలకు తెలియవలసిన అవసరం ఉందని,వెంటనే లేబర్ కార్డు మీద అవగాహన సదస్సులు,అదే విధంగా అడ్డాకూలీల కు వచ్చే బెనిఫిట్స్ ను వచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎంసిపిఐయు పార్టీ తరుపున డిమాండ్ చేశారు.లేనియెడల ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఖన

## గోల్కొండ అమ్మవారి బోనాలకు సేవలందించిన జలమండలి అధికారులకు ఘన సన్మానం





**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 24(సూర్యరేఖ)** గోల్కొండ కోట జగదాంబ మహంకాళీ ఎల్లమ్మతల్లి బోనాల మహెూత్సవాలకు భక్తులకు బోనాల ఏర్పాట్లకు తాగునీరు సరఫరా చేసిన మహానగర జలమండలి అధికారులు డైరెక్టర్ అమరేందర్, సి.జి.యం వినోద్ భార్గవ్,జీ.యం శ్రీను నాయక్,డి.జీ.యం రాజేష్,మేనేజర్ రమేష్ టెక్నీకాల్ ఆఫీసర్ నర్సింగ్ రావు తదితర అధికారుల బృందాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు పాలకమండలి సభ్యులతో కలసి ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించి పూజారి సర్వేష్ పంతులు చేతుల మీదుగా ప్రత్యేక పూజలు జరిపించారు.అధికారులు భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు మాట్లాడుతూ. గోల్కొండ కోట జగదంబ మహంకాళి దేవాలయంలోని నెల రోజులపాటు జరిగిన అమ్మవారి బోనాల జాతరకు,అమ్మవారి 9 పూజలు,బోనాలను ఘనంగా జరిగేందుకు సహకరించిన జమండలి అధికారులకు భక్తుల పక్షాన కృత్షతలు తెలుపుతున్నామని అమ్మవారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా వారిపై ఉండాలని అమ్మతల్లిని వేడుకుంటున్నానని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పాలక వర్గ సభ్యులు ఆకుల చంద్రశేఖర్,నాగులపల్లి శ్రీకాంత్ సంతోష్ గౌడ్,ప్రదీప్ కుమార్ యాదగిరి డి.అనిత,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామాయంపేటలో కేటీఆర్ జన్మదిన వేడుకలు





**కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి సంబరాలు చేసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు..**

**రామయంపేట,జులై24(సూర్యరేఖ)** రామాయంపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,మాజీ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తల నడుమ కేకు కట్ చేసి కేటీఆర్ కు రామాయంపేట మండల,బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించు కొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకుల కార్యకర్తలు మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాల తో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇచ్చి గట్టిగా పోరాడే శక్తిని ఇవ్వాలని అన్నారు.గత 10 సంవత్సరాల్లో బీఆర్ ఎస్ పార్టీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, ఐటి,పురపాలక సంఘం మంత్రిగా కేటీఆర్ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు.పలు శాఖలకు మంత్రిగా ఉండి తెలంగాణను ప్రగతి పథంలో ముందుండి నడిపిస్తూ,ఆ పదవికే వన్నె తెచ్చారని కొనియాడారు.తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాటం చేస్తున్న కేటీఆర్ కు భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని కోరారు రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రానికి మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్.మాజీ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి,బాధ చింతల రాములు,బొగ్గు శ్రీకాంత్ సాగర్,తదితర నాయకులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత..



**నిజాంపేట,జూలై24(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన తుమ్మల మల్లయ్య,కు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మెదక్ ఎమ్మెల్యే,మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 2లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది.ఈ మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల రమేష్,చేతుల మీదుగా బాధితుని కుమారుడు సురేష్,కు ఎల్ఓసిని అందజేశారు.ఎల్ఓసికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు బొమ్మన శ్రీనివాస్ యాదవ రెడ్డి రెడ్డి యాదగిరి,జంగి యాదగిరి, జంగి శ్రీనివాస్,పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

### చల్మెడ బీటీ రోడ్డు పనులు ప్రారంభించేదేప్పుడు.!



**నిజాంపేట,జూలై24(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు గుంతలు,బురద మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.రోడ్డు మరమ్మత్తులకై నిధులు మంజూరైన రోడ్డు పనులు ప్రారంభించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.రోడ్డు బాగా లేకపోవడం వల్ల బస్సు నిలిపివేయడంతో కాలేజీ,స్కూలుకు వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

### సీనియర్ బీ ఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన గుడి మధుసూదన్ రెడ్డి**





**ఉప్పల్,జూలై24 (సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మదుసుధన్ రెడ్డి ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి కేటీఆర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గుడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ నాయకత్వంలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ను నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న కేటీఆర్ మరెన్నో ఇలాంటి పుట్టినరోజు జరుపుకో వాలని గుడి మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు





బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి,జులై24(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు.అనంతరం ఆంజనేయస్వామి దేవాలయంలో కేటీఆర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి,బెల్లంపల్లిలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సుదర్శన్,బెల్లంపల్లి మాజీ ఎంపీపీ సుభాష్ రావు,బెల్లంపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ,యువజన అధ్యక్షుడు అరుణ్,బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు






**నాంపల్లి,హైద్రాబాద్,జులై 24 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ ప్యాలెస్ సర్కిల్ వద్ద బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామా రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ హాజరై కేటీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి,కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించి పార్టీ శ్రేణులకు,అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టి తమ ఆనందాన్ని పంచుకుని కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాములు సత్యనారాయణగౌడ్ దీపక్ పేట్కర్ సత్యం రవిచారి శ్రీనివాస్,నర్సింహా చారి,మహిళ నాయకురాళ్లు జ్యోతిరాజ్ ఎల్.పద్మ, నాయకులు సోమచారి,శ్రీకాంత్ సాగర్,నరేష్ కటిక దశరత్ బాబురావు,తదితర,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ





పొలిపాక అంజయ్య జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జులై 24 (సూర్యరేఖ)** హెచ్ బికాలనీ డివిజన్ అధ్యక్షులు పొలిపాక అంజయ్య జన్మదినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ. అంజయ్యకి జన్మ దిన శుభాకాంక్షలు తెలి పారు.అంజయ్య పార్టీ పటిష్టతకు నిర్విరామంగా కృషి చేశారని,తన జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం విద్య పై తనకు ఉన్న మక్కువను ప్రతిబింభి స్తుందని పేర్కొన్నారు. రేవంతన్న సర్కార్ విద్యావ్య స్థలో విప్లవాత్మక మార్పులు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి బాధ్యత గల పౌరులుగా తమ పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, నవీన్, జెమినీ, వేణు యాదగిరి రాజు ఉదయ్ కిరణ్, మల్లేష్, సుజాత నవీన్ కిషోర్ నిక్కీ,రజిత,జ్యోతి, సురేషగౌడ్ హర్ష రెడ్డి సుబ్బు యాకుబ్ సమయ్య, కిషోర్ కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేముల చిన్న

**ఉప్పల్,జులై24(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా గురువారం బంజారాహిల్స్ నందినగర్ లో వారి నివాసంలో కేటీఆర్ ని తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేముల చిన్న కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేముల చిన్న, సంపత్ రావు,శివ,గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కార్యకర్తకు ఎల్ఓసి అందజేత..



**రామాయంపేట,జులై24(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామా రామాయంపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రొయ్యల హరిప్రసాద్ కు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ రూ.54వేలు చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా గురువారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ....నాకు ఈ చెక్కును అందించినందుకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు అల్లాడి వెంకటేశం,బొట్ల బాబు,సుంకోజి దామోదర్,ఎనిశెట్టి అశోక్, గొల్పర్తి సత్యం,కోటి ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు..

సౌకర్యాలను కల్పించాలి..

గ్రామస్తులు



**నిజాంపేట,జులై24(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.గ్రామంలో మార్కెట్ సంత కావడంతో వర్షానికి కూరగాయల విక్రయదారులు, కొనుగోలుదారులు ఇబ్బందులకు గురయ్యారు.గత కొన్నేళ్లుగా మార్కెట్ లో ప్రజలకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రతి గురువారం నిర్వహించే మార్కెట్ సంతలో కూరగాయలు విక్రయించుకునే వారికి టాయిలెట్స్ సదుపాయం లేకపోవడం ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రతి సంవత్సరం తైబజార్ పేరిట వేలం పాటలు జరిపి గ్రామపంచాయతీకి నిధులు సమకూర్చుకున్న మార్కెట్లలో కనీస సౌకర్యాలు కల్పించడంలేదని విక్రయదారులు ఆరోపిస్తున్నారు.అలాగే గ్రామంలో డైలీ మార్కెట్ లో కూరగాయలు విక్రయించే వారికి పక్కా స్థలం లేకపోవడంతో రోడ్లపై కూరగాయలు అమ్ముకుంటున్నారు.దీంతో వాహనదారులకు ఇబ్బందులు గురవుతున్న గ్రామపంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ వర్షాకాలం వర్షం పడినట్లయితే కొనుగోలు విక్రయదారులకు కనీస సౌకర్యాలు లేక వర్షానికి తడిసే పరిస్థితి నెలకొంది.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి మార్కెట్లో కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెట్టు నటరాజ్



**నాంపల్లి,హైద్రాబాద్,జులై 24(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను తెలంగాణ భవన్లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ మెహిదీపట్నం డివిజన్ అధ్యక్షులు మెట్టు నటరాజ్ మర్యాద పూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నానో డిఏపి వాడకంపై రైతులకు అవగాహన



**నిజాంపేట,జూలై24(సూర్యరేఖ)** వ్యవసాయంలో నూతనంగా వస్తున్నటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అలవర్చుకోవాలని,అప్పుడే రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక పంటల దిగుబడి పెరిగి అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు. ఈ మేరకు నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు నానో డిఏపి వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నానో డిఏపి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినటువంటి ప్రత్యేక రకమైన ద్రవరూపమైన ఎరువు ద్వారా మొక్కల పత్రాల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్కలోకి వెళ్లడం జరుగుతుంది. పంటలు దిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రారంభ దశలో మొక్కలకు భాస్వరం ఎరువులు వాడడం ద్వారా వేరు వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. వేరు వ్యవస్థ బాగా పెరిగినప్పుడే పంటలు ఏపుగా పెరిగి మంచి దిగుబడి ఇచ్చే అవకాశం ఉంది. బాస్వరం ఎరువుల ద్వారా పూత దశలో కూడా మంచి సానుకూల ప్రభావం ఉండే అవకాశం ఉంటుంది. క్షేత్రస్థాయిలో రైతులు మోతాదుకు మించి ముఖ్యంగా రసాయన ఎరువులు అయినటువంటి 20.20.0.13,డిఏపి,లను మోతాదుకు మించి వాడడం ద్వారా నేల కాలుష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. అదేవిధంగా సాంప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసినటువంటి ఎరువుల్లో కేవలం 30 నుంచి 40 శాతం మాత్రమే పంట తీసుకోవడం జరుగుతుంది. మిగతా ఎరువులు వృధాగా పోయే అవకాశం ఉంటుంది. ఈ నానో టెక్నాలజీ ద్వారా తయారుచేసిన నానో డిఏపి విధానంలో పత్ర రంధ్రాల ద్వారా భాస్వరం ఎరువులు మొక్కలకు 70 నుంచి 80 శాతం సంగ్రహించడం ద్వారా ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి రైతుకు పంట దిగుబడిలో మంచి ప్రభావం చూపుతుంది. రైతుకు అతితక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయి. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వ్యవసాయశాఖ ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పి.శ్యాంసుందర్ రెడ్డి, ఎన్.చిత్తరంజన్ దాస్,ప్రాథమిక సహకార సంఘం కార్యనిర్వాహణ అధికారి గోపాల్ రెడ్డి,రైతులు, పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**వికలాంగులకు దుప్పట్లు పంపిణీ..**
**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూలై 24 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం నాచారం డివిజన్ లో గ్రేటర్ బీఆర్ ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి హాజరై డివిజన్ లోని సుమారు 100 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కేటీఆర్ పుట్టినరోజు కేకును ఎమ్మెల్యే కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ప్రజల పక్షాన నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీని నిలదీస్తున్న కేటీఆర్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీశివ శంకర మహామాయి దేవి విశేషపూజలు, అన్న ప్రసాద వితరణ





**ఉప్పల్,జూలై 24(సూర్యరేఖ)** ఉప్పల్ లోని శ్రీశివ శంకర మహామాయి దేవాలయం లో ఆషాడ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవం తచారి బిక్షపతి రాజగోపా ల చారి శ్రీనివాస్ చోల్లేటి పురుషోత్తం చారి బ్రహ్మ చారి శ్రీనివాస్ శ్రీధర్ పల్లెర్ల గోపి సతీష్ రాజు శ్రీనివాస్ రాజమల్లేష్ చారి బజార్ జగనాథ్ గౌడ్,శామీర్ పేట హను మంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి సాగర్ దాసోజు ప్రవీణ్ కృష్ణ రెడ్డి మామిల్ల బాలరాజ్ మేకల దయసాగర్ రెడ్డి,గుండాల అనిల్ రెడ్డి,నర్సింహాచారి తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,తురాయిదాస్ మహేష్ జగన్ బిక్షపతి ప్రభుదాత్ రామ్ ప్రకాష్ గోపిచారి,పసుపు నేటి రమేష్ వెంకటయ్య కుమార్ భాస్కర్ చారి పాపయ్య గౌడ్ రాజు సందీప్,మహేష్ కుమార్ భవాని శంకర్,బింగి దీపు గౌడ్,యాపురం శ్రీనివాస్ మాడువు లక్ష్మణ్ సంతోష్ కుమార్ బంటి శ్రీను శ్రీనివాస్ గౌడ్ గణేష్ గౌడ్ యాదిగౌడ్ వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో బీఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..



**ఉప్పల్,జూలై24(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ లోని వీటి కమాన్ దగ్గర బీఆర్ఎస్ నాయకులు,ఉద్యమకారులు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి,టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు మహిళా నాయకురాలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళ మృతి..



**మందమర్రి,జులై24(సూర్యరేఖ)** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో పాముకాటుకు ఓ మహిళ మృతి చెందింది. అదనపు ఎస్సై మజీద్ తెలిపిన వివరాల ప్రకారం..తుర్కపల్లి గ్రామానికి చెందిన మంద శ్రీలత (30) బుధవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో కాలకృత్యాల కోసం బాత్ రూమ్ కు వెళ్లగా,ఆమె కుడికాలు మడమపై పాము కాటు వేసింది. వెంటనే ఆమె విషయాన్ని ఆమె భర్త మంద రాజుకు తెలుపగా హుటాహుటిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో ఆమెను మొదట మంచిర్యాల ప్రభుత్వ తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్య చికిత్స కోసం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో శ్రీలత మృతి చెందింది. అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివాహం అయ్యి సంవత్సరం ముగియక ముందే శ్రీలత మరణించడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఈ మేరకు మృతురాలి భర్త మంద రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని అదనపు ఎస్సై మజీద్ తెలిపారు.

## నేడు కొల్చారం రైతు వేదిక నందు కొత్త రేషన్ కార్డుల పంపిణీ..

తహసిల్దార్ శ్రీనివాసచారి



**కొల్చారం,జులై24(సూర్యరేఖ)** కొల్చారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఈనెల 25 తేదీ శుక్రవారం ఉదయం 11.00 గంటలకు క్రొత్త రేషన్ కార్డ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని మండల తాహసిల్దార్ శ్రీనివాసచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,లు ఇతర ఉన్నత అధికారులు హాజరు అవుతున్నారని మండల తహసిల్దార్ శ్రీనివాసచారి వెల్లడించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ



**కుకునూరుపల్లి,జూలై24(సూర్య రేఖ)** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉమ్మడి కొండపాక మండలం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్,వాటర్ బాటిల్లు ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ పుల్లూరి శశాంక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నంత స్థానంకు ఎదగాలని కోరారు. అలాగే పిల్లలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ర్యాంకులు తెచ్చుకుంటే వారికి ఇంకా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ చింత రవి,హరికృష్ణ,కృష్ణవేణి,ఆర్య వైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్,మాజీ సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం,కుకునూరుపల్లి మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్,గ్రామ అధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం,వాసవి క్లబ్ ఉమ్మడి కొండపాక అధ్యక్షుడు ఉప్పలరాజు,సెక్రెటరీ వేముల శివప్రసాద్ కోశాధికారి కాపాటి రాజకుమార్,పిఆర్ఓ నంగునూరు రఘువీర్,క్లబ్బు కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి బాలయ్య,సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ హోంశాఖ మంత్రి మహమూద్ అలీ**

**ఉప్పల్,జూలై24(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఉప్పల్ నియోజకవర్గ శాసనస భ్యులు బండారి లక్ష్మారెడ్డి,మాజీ హోంశాఖ మంత్రి మహమూద్ అలీ ముఖ్యఅతిథులుగా హాజరై చిలుకానగర్ డివిజన్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. అనంతరం నినాదాలతో హ్యాపీ బర్త్ డే కేటీఆర్ లాంగ్ లీవ్ కేటీఆర్ అంటూ స్వీట్లు పంచుకున్నారు.ఇలాంటి బర్త్ డేలు కేటీఆర్ మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,బాణాల నారాయణరెడ్డి, రామాంజనేయులు బాలకృష్ణగౌడ్ యాదగిరి, పోచయ్య ఎండి మహమూద్,ఎండి షఫీ,శ్యామ్, బాలు,బంటి గౌడ్,సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు





**భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి..**
**రాజేంద్రనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి**

**రాజేంద్రనగర్,జులై24(సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు.గురువారం కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలను రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలేజ్ విద్యార్థులు పాఠశాల విద్యార్థుల సమక్షంలో మొక్కలను నాటి భారీ కేక్‌ను విధుల సమక్షంలో కట్ చేసి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ. జన హృదయ నేత మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో మొద టి స్థానంలో నిలిపిన నిబద్ధత గల కార్యదర్శు కుడు నిరంతరం ప్రజల గురించి ఆలోచించే మంచి మనసున్న నాయ కుడని కొనియాడారు. అధికార కాంగ్రెస్ ప్రభు త్వానికి సింహం స్వప్నమై



గర్జిస్తున్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కారణజ న్ముడని వ్యాఖ్యానించారు.కేటీఆర్ ఆధ్వర్యంలో ఐటీ రంగం ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. భవిష్యత్ తరాలు భూమిపై మనుగడ సాగించా లంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీతంరాజ్,నవీన్ కుమార్ గిరి బాబు రఘు ముదిరాజ్ నరేందర్ రెడ్డి నరేష్ ముదిరాజ్ కిరోసిన్ రాజు కట్టల మండిగౌతమ్ సుల్తానా మహేష్ వెంకటస్వామి ఉమా రెడ్డి ప్రకాష్ గౌడ్ అకిరా నందన్ ప్రతీక్ రెడ్డి సందీప్ రెడ్డి సంజయ్ విక్రాంత్ శ్రావణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలి

## కొత్త రేషన్ కార్డ్స్ పంపిణీకి శ్రీకారం..
## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్

**కొల్చారం,జులై 24(సూర్యరేఖ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైతే 6గ్యారంటీల అమలు చేస్తూ ప్రతి సామాన్యుడికి రేషన్ కార్డు అవసరమని,గత ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసిందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ అన్నారు.ముఖ్యమంత్రి పేదల పెన్నిధి అందరి ఆకలి తీర్చడానికి సన్నబియ్యాన్ని ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి అందాలని ఉద్దేశంతో రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టడం మనకు ఎంతో సంతోషకరం అన్నారు.ఈనెల 25 తేదీ శుక్రవారం ఉదయం 11.00 గంటలకు కొల్చారం రైతు వేదికలో మండలానికి మంజూరైన 380 కొత్త రేషన్ కార్డులు,1800 ఆడింగ్ కార్డులను పంపిణీ చేయడానికి జిల్లా కలెక్టర్ వస్తున్నారని తెలిపారు. గ్రామాల లిస్టు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పంపడం జరిగిందన్నారు.అట్టి లిస్టులు చూసు కొని ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారున్ని మండల కేంద్రానికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేసి,రాబోయే ఎన్నికల కోసం అందరు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమానికి నర్సా పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరవుతారని వెల్లడించారు.రేషన్ కార్డుల పంపి ణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు సభ్యులు నాగులగారి మల్లేశంగౌడ్ తెలిపారు.



## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



**కుకునూరుపల్లి,జూలై24(సూర్యరేఖ)** సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కుక్కునూరు పల్లిమండల గ్రామ ఆర్యవైశ్య సంఘం,అమావాస్య అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది.ప్రతినెలలో వచ్చే అమావాస్య పర్వదినాన అన్నదానం చేయడం వలన మన పితృదేవతలు తృప్తి పెడతారు.అదేవిధంగా మన పూర్వీకులు జ్ఞాపకార్థం చేసుకొని వారి పేరున అమావాస్య రోజు అన్నదానం చేయడం వలన మన కుటుంబాలు బాగుపడతాయి.అనేనమ్మకంతో అన్నదానం చేయడం జరుగుతుందని ఆర్య వైశ్య మహాసభ సభ్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు కాసం నవీన్ కుమార్,మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాడు రంగం,ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్,గ్రామ అధ్యక్షుడు గంగిశెట్టి పాండురంగం ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ అధ్యక్షులు ఉప్పలరాజు,సెక్రటరీ వేముల ప్రసాద్,కోశాధికారి కాపార్తి రాజకుమార్,పిఆర్వో నంగునూరు రఘువీర్,ఆర్యవైశ్య మహాసభ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గోల్కొండ మహంకాళి అమ్మవారి ఆషాఢమాసం బోనాలు

**- చైర్మన్ చంటిబాబు**



**నాంపల్లి,జూలై24(సూర్యరేఖ)** గోల్కొండ కోటలో వెలసిన మహిమాన్విత జగదాంబ మహంకాళీ ఎల్లమ్మ తల్లికి ఆలయలో నెలరోజులుగా భక్తి శ్రద్ధలతో పూజారి సర్వేష్ పంతులు చేతుల మీదుగా ఆచార వ్యవహారాలతో 24 గురువారం జరిగిన 9 పూజలు చివరి రోజు పూజా కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయని ఆలయ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు పేర్కొన్నారు.ఈ సందర్భముగా చంటిబాబు మాట్లాడుతూ..బోనాల పండు గను విజయవంతం చేసేందుకు కృషి చేసిన నాయకులకు సహకరించిన ప్రభుత్వ వివిధ విభాగాల అధికారులకు,ఉద్యోగులకు,వృత్తి పనివారలకు భక్త జనుల వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆదిల్ పేట గ్రామంలో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు





**మందమర్రి,జులై24 (సూర్య రేఖ)**భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి,సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం అదిల్ పేట గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో కేటీ ఆర్ పుట్టిన రోజు వేడుకల కు ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ సభ్యులు వేల్పుల రవి పాల్గొని కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయి,పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వేల్పుల రవి మాట్లాడుతూ..తెలంగాణ భవిష్యత్తు నాయకుడు కేటీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగ శ్రీనివాస్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ రాజకుమార్ మాజీ కోప్షన్ నజీర్,నాయకులు రవీందర్ రావు,సంకె శ్రీనివాస్ మధు అడప రాములు రవి నాయక్ చిరంజీవి సుగుణకర్ రావు,సిద్ధం వెంకట స్వామి జంపన్న సతీష్ రాజారాం శ్రీను శ్రీనివాస్ కొట్రంగి తిరుపతి రాజయ్య శ్రీను సాగర్ సాయి తిరుపతి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్యను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం







## పాల్గొన్న వ్యవసాయ వర్సిటీ వీసీ,రిజిస్ట్రార్లు

**రాజేంద్రనగర్,జులై24(సూర్యరేఖ)** ఆషాఢమాసంలో అమావాస్యను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం డాక్టర్ ఆల్దాస్ జానయ్య,రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్,లు అన్నారు.గురువారం శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎడ్లకాడి బాబురావు,లతా దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకొని వన భోజనాలు చేశారు. అనంతరం అమ్మవారి గుడి తరపున ఆలయం అభివృద్ధికి సహకరించాలని వీసీనికోరారు.ఈ మేరకు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోల్కొండ రాజు కుమార్, ఎడ్లకాడి సూర్యం చంద్రశేకర్ లేవిరాజ్ సుమన్,ల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు ఎమ్.శ్రీనివాస్ యాదవ్ జయరాం రాజు కొలమీద యాదయ్య మంగలారం శ్రీనివాస్ ఆగపల్లి నర్సింహా గౌతమ్నాని ఉపేందర్ జనార్ధన్ అనిల్ కుమార్ ప్రసాద్ సరస్వతి సునంద శారద సక్కు భాయి అనురాధ జ్యోతి హేమలత అమృత మీనా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మందమర్రి,జులై24(సూర్య రేఖ)**భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి,సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పట్టణ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని మనో వికాస్ పాఠశాలలో కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ హాజరై విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేసి,పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ..తెలంగాణ భవిష్యత్తు నాయకుడు కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టిబిజికెఎస్ నాయకులు,వార్డు అధ్యక్షులు,యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర మరవలేనిది

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..**
**మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్**






**రాజేంద్రనగర్,జులై24(సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు.కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాన్ని గణేష్ నగర్ విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మైలార్దేవ్ పల్లి డివిజన్ ఉన్నత పాఠశాలల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో చేపట్టారు.అనంతరం నిరుపేదలకు మంచి భోజనాన్ని అందించారు. టీఎన్జీయూస్ కాలనీ చౌరస్తాలో కేటీఆర్ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ. కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ హైదరాబాద్ మహానగరాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్ది ప్రపంచంలోని గొప్ప నగరాల జాబితాలో చేర్చారని అన్నారు.తెలంగాణ అభివృద్ధి కోసం అనేక ఐటీ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురావడంలో కేటీఆర్ చేసిన కృషిని గుర్తు చేశారు.భవిష్యత్తు రాజకీయాలను శాసించేది కేటీఆరే అని,ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను అగ్ర భాగాన నిలబెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ఈ నీచపు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కేటీఆర్ బీఆర్ఎస్ బ్యానర్లు ఫ్లెక్సీలు తొలగించినంత మాత్రాన తెలంగాణ ప్రజల గుండెల్లో నుంచి చెరిపేయలేరన్నారు.అది చిరస్థాయిగా వారి పేర్లు ప్రజల గుండెల్లో ఉంటాయని తెలిపారు.రాష్ట్రంలో ఇస్తానన్న 420 వాగ్దానాలు మరిచి కేసీఆర్ కేటీఆర్ లను దూషిస్తూ రాక్షస పాలన చేస్తున్నారన్నారు.ఈ రాక్షస పాలనను అంతమొందించే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్,సోమ శ్రీనివాస్ గుప్తా అక్కం రఘు యాదవ్ నోముల రాముయాదవ్,ఎడ్లకాడి సూర్యం గుమ్మడి కుమార్ బండ రాజేష్ యాదవ్ మైసిరెడ్డి గంజి రాజు కొంపల్లి జగదీష్ ప్రవీణ్ ఈశ్వర్ చిరంజీవి జగన్ ముదిరాజ్ సునీల్ భాస్కర్ వెంకటరమణ వి.మధు భూదేవి సరిత మహేష్ అరుణ రెడ్డి శివ మల్లేష్ ఎస్.అశోక్ సోమ సందీప్ నరేష్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా వాస్తవాలను వెలువరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జులై24(సూర్య రేఖ)** రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను ప్రింట్,ఎలక్ట్రానిక్ పాత్రికేయులు సద్వినియోగపరచుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాస్తవాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో పాత్రికేయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందని,అభివృద్ధి,సంక్షేమం దిశగా ప్రభుత్వాలు చేపట్టే పథకాలు,కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రజలందరికీ తెలిపి పథకాల ఫలాలు పొందే విధంగా చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ మారుమూల గ్రామాల నుండి అభివృద్ధి చెందిన పట్టణాల వరకు తమ పరిధిలో జరుగుతున్న అన్యాయాలను,ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడంలో పాత్రికేయులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు.మీడియా ద్వారా ప్రపంచానికి తెలియని ఎన్నో వాస్తవాలు బయటపడ్డాయని,ఎంతో మంది బాధితులకు అవసరమైన సహాయం,న్యాయం అందాయని తెలిపారు.కానీ జిల్లాలో కొంతమంది పాత్రికేయులు అవాస్తవ వార్త కథనాలను ప్రచురిస్తూ వ్యాపార,వాణిజ్య సంస్థలలో,ప్రభుత్వ కార్యాలయాలలో,వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చిందని తెలిపారు.

# ఘనంగా ఒడిబియ్యం మహా ప్రసాదం





**పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుమార్ గౌడ్**

**రాజేంద్రనగర్,జులై24(సూర్యరేఖ)** శ్రీఈదమ్మ,శ్రీ భూలక్ష్మమ్మ అమ్మవార్ల ఒడిబియ్యం మహా ప్రసాదం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేయడం సంతోషఃగా ఉందని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుమార్ గౌడ్,మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి,లు అన్నారు. రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలోని శ్రీఈదమ్మ,శ్రీ భూలక్ష్మమ్మ అమ్మవార్లలను దాదాపు 2 వేల మంది భక్తులు వచ్చి అమ్మవారి ప్రసాదం భోజనం చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానికులు యువకులు వివిధ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల పెద్దలు,మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. 12.30 గంటలకు అమ్మవారికి నైవేద్యం సమర్పించి 12.45 నుంచి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమం 3 గంటల వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ సీనియర్ జర్నలిస్టు మేడం మధుసూదన్,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గుండ్ర కొమురయ్య,మహిళా మోర్చా నాయకురాలు వినీతరెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్,అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సులిగె వెంకటేష్,మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి,నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎం.నాగేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కడెం సుధాకర్,యువనాయకుడు బొక్క బాలరెడ్డి గుంజ బాబురావు,ఇ.వేణు గోపాల్,గడిల పద్మావతి సరితారెడ్డి,సుకుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ‘ప్రజలకు మెరుగైన వైద్య సేవలు’

**బెల్లంపల్లి నియోజకవర్గం కాజీపేటలో**
**సందర్శించిన కలెక్టర్ కుమార్ దీపక్**



**బెల్లంపల్లి,జూలై24(సూర్య రేఖ)**బెల్లంపల్లి నియోజకవర్గ కాసిపేట జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక,సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ కుమార్ దీపక్ చెప్పారు.కాసిపేట మండలంలోని పిహెచ్ సిని సందర్శించి వార్డులు,మందుల నిల్వలు పరిసరాలను పరిశీలించారు.వైద్యరంగాన్ని అభివృద్ధి చేస్తూ ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.సీజన్ వ్యాధులు పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

# ఆగస్టు 2న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం



**519 మంది విద్యార్థులకు పట్టాల ప్రధానం..**
**రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్**

**రాజేంద్రనగర్,జూలై24(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం ఆగస్టు 2న నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు.స్నాతకోత్సవంలో 519 మంది యుజి,పీజీ, పీహెచ్డీ విద్యార్థులు పట్టాలు అందుకోనున్నారని చెప్పారు.రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించనున్న స్నాతకోత్సవంలో భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఏఆర్)డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఏం.ఎల్ జాట్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నారని రిజిస్ట్రార్ వెల్లడించారు.రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయ కులపతి జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన ఈ స్నాతకోత్సవం జరగనుందని తెలిపారు. స్నాతకోత్సవంలో 322 మంది మహిళలు, 197 మంది పురుషులు పట్టాలు అందుకోనున్నారని, వారిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన 9మంది,పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయనున్నామని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. అలాగే ఇద్దరు పీజీ,పీహెచ్డీ విద్యార్థులకు రూ.25 వేల చొప్పున నగదు బహుమతిని అందజేస్తారు. వీరితోపాటు 20 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కూడా బంగారు పతకాలను స్నాతకోత్సవంలో అందజేయనున్నామని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు.స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు స్నాతకోత్సవంలో పాటించవలసిన సూచనలు,అడ్మిట్ కార్డు,డ్రెస్ కోడ్ వివరాలను విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో చూడవచ్చని రిజిస్ట్రార్ వివరించారు.

# ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర









**రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో సమాచార ప్రత్యేక కమిషనర్ ప్రియాంక**

**రాజేంద్రనగర్,జులై24(సూర్యరేఖ)** ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి అని,రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని సమాచార ప్రత్యేక కమిషనర్ ప్రియాంక వ్యాఖ్యానించారు.గురువారం నాంపల్లి మీడియా అకాడమీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అవసరమైన సౌకర్యాలను అందించడంలో మీడియా అకాడమీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అకాడమీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని ఆమె తెలిపారు. పాత రోజుల్లో వార్తలను అందించే పద్ధతి చాలా కష్టంగా ఉండేదని,కానీ ఇప్పుడు వాట్సాప్,సోషల్ మీడియా ద్వారా వార్తల సమాచారం అందరికీ సెకన్లలో చేరుతుందని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని ఆమె చెప్పారు.ఈ సమాజంలో ఏమి జరిగిందో ప్రజలకు నిజచిగా నిక్కచ్చితంగా నిజాయితీగా తెలియజేయాలని లభించే సమాచారం ఆధారంగానే ప్రజలు విషయాలు తెలుసుకుంటారని ఆమె సూచించారు.అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించడం,వారికి సహాయం చేయడం వల్ల చాలా మంది పిల్లల చదువుకు గొప్ప ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని,వారికి సంబంధించిన బీమా పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.విధుల్లో ఉండి ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని వారికి ఆర్థిక సహాయం అందిస్తామని,ప్రభుత్వం అనేక ఇతర సంక్షేమ పథకాలను అందిస్తుందని ప్రభుత్వం తన శాఖ ద్వారా జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తుందని ఆమె వెల్లడించారు.అనంతరం పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు.ఈ సమావేశాన్ని నిర్వహించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఇటీవల ప్రమాదాలకు గురై పని చేయలేని 180 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా మరణించిన వారి కుటుంబ సభ్యుల కు అకాడమీ రూ.3 వేల పెన్షన్ అందిస్తుందని చెప్పారు.వారి పిల్లల ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకు అవసరమైన ఫీజులను అకాడమీ చెల్లిస్తుందని ఆయన అన్నారు.ఈ అకాడమీ ద్వారా ఎడిటర్లు మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు సెమినార్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పటివరకు 4 జిల్లాల్లో శిక్షణ తరగతులు సెమినార్ లు నిర్వహించామని అన్నారు.మరో మూడు రోజుల్లో,నైపుణ్యం కలిగిన జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి మరికొన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రసంగాలలో దిశ ఎడిటర్ మార్కండేయ వార్తలు,కథనాలపై సంక్షిప్త ప్రజెంటేషన్లు ఇచ్చారు.సీనియర్ జర్నలిస్ట్ గోవింద రెడ్డి క్రైమ్ న్యూస్ పై,99 టీవీ చీఫ్ ఎడిటర్ బాలనారాయణ శిక్షణా తరగతులలో డిజిటల్ మీడియాపై ప్రసంగించారు.ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా డీఆర్డీఏ పిడి శ్రీలత పాల్గొని డీఆర్డీఏ విధానాలను,సెర్ఫ్ ద్వారా మహిళలకు అందించే వడ్డీ లేని రుణాలను వివరించారు.అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు రంగారెడ్డి జిల్లా ప్రజా సంబంధాల అధికారి పిసి.వెంకటేశం టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఎండి సలీంపాషా,కార్యదర్శి ఎం.సత్యనారాయణ రాజేందర్ నగర్ టియుడబ్ల్యూజే అధ్యక్షుడు మేకల దామోదర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీ

**రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**



**మందమర్రి,జులై24(సూర్య రేఖ)** పట్టణంలోని ఆగ్రోస్ రైతు కేంద్రంను తనిఖీ చేసిన అధికారులు,జిల్లా కలెక్టర్,డీసీపీల ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ,పోలీస్ శాఖ వారి సంయుక్త తనిఖీలలో భాగంగా గురువారం జిల్లా వ్యవసాయ అధికారి,ఛత్రునాయక్,సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్,తహశీల్దార్ సతీష్ కుమార్ శర్మ,అదనపు ఎస్సై శ్రీనివాస్ తో కలిసి మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం,ఆదిల్ పేట గ్రామంలోని మాలికా ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను,గోదాములను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్ ఎరువుల డీలర్లకు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగినది.ఎవరైనా డీలర్లు ఎరువులను అధిక ధరలకు అమ్మినా అలాగే రైతులకు ఇతర ప్రోడక్టులను లింక్ చేసి అమ్మినా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ,ప్రతీ ఎరువుల దుకాణం నందు స్టాకు నిలువలు,ధరల పట్టిక రైతులకు కనపడేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. వానాకాలం సీజన్ కు గాను రైతులకు కావలసినవి అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు.వ్యవసాయ సాగు కొరకు మాత్రమే యూరియా అమ్మాలని,పారిశ్రామిక ప్రయోజనాలకు అమ్మకూడదని హెచ్చరించారు.తదుపరి రైతులతో మాట్లాడుతూ. యూరియా ఇతర ఎరువుల లభ్యత గురించి,వాటి ధరల గురించి అడిగి రైతులకు ఇబ్బంది లేదని తెలుసుకున్నారు. రైతులు యూరియా ఎరువు కొరకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఈ వానాకాలం సీజన్ కు గాను సరిపడా స్టాకును జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు తెప్పించడం జరుగుతుంది.రైతులు అధిక మోతాదులో ఎరువులను వాడి పంట భూములను నిస్సారం చేయకూడదని అదే విధంగా రైతులు నానో యూరియా,నానో డీఏపీల పైన మొగ్గు చూపాలని సూచించారు.అదే విధంగా ప్రతీ పట్టాదారు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి,వ్యవసాయ విస్తరణ అధికారి ఎం తిరుపతి,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి,ఏఎస్ఐ మల్లేశం హెడ్ కానిస్టేబుల్ మొయిన్, కానిస్టేబుల్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రిపురం మీరాలం చెరువుపై ఐకానిక్ వంతెన..

**రూ.430 కోట్లు కేటాయింపు**



**రాజేంద్రనగర్,జులై 24(సూర్యరేఖ)**నగర శివారులోని శాస్త్రిపురం మీరాలం చెరువుపై ఐకానిక్ వంతెన కోసం తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.ఈ వంతెన నిర్మాణానికి రూ.430 కోట్లు కేటాయిస్తున్నట్లు పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది.దీన్ని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ శాస్త్రిపురం నుంచి బెంగళూరు హైవేను కలుపుతూ ఈ ఐకానిక్ వంతెన నిర్మాణం జరగనుంది.

## ఆంక్షలు లేకుండా రైతులకు బ్యాంకులు రుణాలివ్వాలి

**జిల్లా కలెక్టర్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ**

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలోనీ రైతులకు రుణలిచ్చేం దుకు బ్యాంకులు వివిధ రకాల ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కలెక్టర్ జోక్యం చేసుకుని రైతులకు రుణాలిచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సూచించారు. గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు జీవన్ రెడ్డి లేఖ రాశారు.రాష్ట్రంలో రైతుల భూములకు సంబందించిన పట్టాదారు పాసుబుక్కులు తనాఖ పెట్టుకోకుండానే బ్యాంకులు పంట రుణాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికి జగిత్యాల జిల్లాలో బ్యాంకులు రైతులకు తనాఖ లేకుండా రుణాలు ఇవ్వడంలేదని వాపోయారు.అలాగే పట్టాదారు పాస్ బుక్కులు జారీ చేయబడినటువంటి అసైండ్ భూములకు సైతం పంట రుణాలివ్వాలన్నారు.పట్టాదారు పాస్ బుక్కులు బ్యాంకులో డిపాజిట్ లేకుండా, అలాగే పాస్ బుక్కులు కలిగిన ఆసైన్ భూములకు సంబందించిన రైతులకు పంట రుణలిచ్చే విధంగా జిల్లా కలెక్టర్ లీడ్ బ్యాంక్ అధికారులు, వివిధ బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని జీవన్ రెడ్డి కలెక్టర్ సూచించారు.

## డిగ్రీ ప్రవేశాల కోసం చివరి విడతగా దోస్త్ స్పెషల్ ఫేస్ షెడ్యూల్ విడుదల

**జగిత్యాల :** 2025- 26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ లో అడ్మిషన్ పొందేందుకు రూపొందించబడిన దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్, తెలంగాణ) చివరి విడతగా స్పెషల్ ఫేస్ నోటిఫికేషన్ ను ఉన్నత విద్యామండలి జూలై 24 న విడుదల చేయడం జరిగిందని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ , దోస్త్ కన్వీనర్ జి.చంద్రయ్య సంయుక్త ప్రకటనలో తెలియజేయడం జరిగింది.దోస్త్ స్పెషల్ ఫేస్ షెడ్యూల్ ప్రకారం విద్యార్థులు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జూలై 25వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని,జూలై 25 వ తేదీ నుండి జూలై 31 వరకు వెబ్ ఆప్షన్ ప్రక్రియ ద్వారా కళాశాలలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.ఆగస్టు 3న స్పెషల్ ఫేస్ అడ్మిషన్ల అలాట్మెంట్ ప్రకటించడం జరుగుతుందని, ఆగస్టు 3 నుండి ఆగస్టు 6 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ను పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్ట్ చేసుకున్న విద్యార్థులు ఆగస్టు 4 నుండి ఆగస్టు 6వ తేదీ లోగా కళాశాలలో ఒరిజినల్ టిసి మరియు ఇతర సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో వచ్చి రిపోర్టు చేయవలసి ఉంటుందని, విద్యార్థి ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయకపో యినా మరియు కళాశాలలో సిసిఓటిపితో రిపోర్ట్ చేయకపోయినా సీటు రద్దు అవుతుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ తెలియజేశారు. స్పెషల్ ఫేస్ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు అడ్మిషన్ పొందు టకు చివరి అవకాశం అని విద్యార్థులందరూ స్పెషల్ ఫేస్ అవకాశాన్ని ఉపయోగించుకొని అడ్మిషన్ పొందాల ని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేయడం జరిగింది. దోస్త్ స్పెషల్ ఫేస్ నోటిఫికేషన్ ప్రకారం ఇప్పటివరకు మూడు విడతలలో అడ్మిషన్ పొందని విద్యార్థులు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించకుండా స్పెషల్ ఫేస్ లో పాల్గొనవచ్చును. ఇదివరకు దోస్తు ద్వారా రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులు 400 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి స్పెషల్ ఫేస్ లో పాల్గొనవచ్చు

## సానుకూల సంకేతాలతో మార్కెట్ దూకుడు

అమెరికా, జపాన్ దేశాల మధ్య వాణిజ్య ఒప్పం దం వార్తలతో ఆసియా మార్కె ట్ల నుంచి అందిన సానుకూల సంకేతాల నడుమ బుధవారం మన ఈక్విటీ మార్కెట్ దూకుడు ప్రదర్శించింది. బ్యాంకింగ్, ఆయిల్ రంగాల షేర్లలో విలువ ఆధారిత కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 539.83 పాయింట్లు లాభపడి 82,726.64 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సూచీ 599.62 పాయింట్ల లాభంతో 82,786.43ని తాకింది. నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో 25,219.90 వద్ద క్లోజయింది. హెచ్‌డీఎఫసీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు ఒక దశలో 52 వారాల గరిష్ఠ స్థాయిని తాకినా చివరికి 1 శాతం లాభంతో ముగిశాయి. ఎస్‌బీఐ జారీ చేసిన క్యూఐపీ సూపర్ డూపర్ హిట్టయింది. ఇష్యూ ప్రారంభమైన తొలి రోజే నాలుగింతలకుపైగా సబ్‌స్క్రైబ్ అయింది. ఈ క్యూఐపీ ద్వారా రూ.25,000 కోట్లు సమీకరించాలని ఎస్‌బీఐ భావించగా, ఇష్యూ ప్రారంభమైన కొద్ది సేపటికే రూ.1.12 లక్షల కోట్లకు బిడ్స్ అందాయి. ఇందులో మూడింట రెండు వంతుల బిడ్స్ విదేశాల నుంచి వచ్చినట్టు ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి చెప్పారు. ఎస్‌బీఐ ఆర్థిక పునాదులపై మదుపరులకు ఉన్న నమ్మకానికి ఈ క్యూఐపీ సబ్‌స్క్రిప్షన్ ఒక ఉదాహరణ అన్నారు. ఎల్ఐసీతో సహా అనేక సంస్థలు ఈ ఇష్యూ కోసం బారులు తీరాయి.

## దక్షిణాఫ్రికా కంపెనీపై నాట్కో ఆసకి

హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే నాట్కో ఫార్మా వ్యాపార విస్తరణ చేపట్టింది. ఇందులో భాగంగా దక్షిణా ఫ్రికాకు చెందిన ఫార్మా కంపెనీ యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ హోల్డింగ్స్ ఈక్విటీలో 36 శాతం మైనారిటీ వాటా కొనుగోలు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇందుకోసం యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ వాటాదారులకు ఒక్కో షేరుకు 4.27 డాలర్ల చొప్పున 22.6 కోట్ల డాలర్లు (సుమారు రూ.2,100 కోట్లు) చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. వాటాదారులు ఇందుకు అంగీకరిస్తే యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ ఈక్విటీలో నాట్కో ఫార్మాకు 35.75 వాటా లభిస్తుంది. నాట్కో ఫార్మాకు ఇప్పటికే ఈ కంపెనీ ఈక్విటీలో 0.8 శాతం వాటా ఉంది. అన్ని అనుమతులు లబిస్తే నాలుగు నెలల్లో ఈ లావాదేవీ పూర్తవుతుందని భావిస్తున్నారు. ఫార్మా మార్కెట్ పరంగా చూస్తే ఆఫ్రికా ఖండంలో దక్షిణాఫ్రికా అతి పెద్ద మార్కెట్. ఈ మార్కెట్‌లో యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ కంపెనీకి మంచి పట్టుంది. యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ ఈక్విటీలో 36 శాతం కొనుగోలు చేయడం ద్వారా దక్షిణాఫ్రికాతో పాటు మిగతా ఆఫ్రికా దేశాల్లోనూ పట్టు పెంచుకునే అవకాశం ఉంటుందని నాట్కో ఫార్మా సీఈఓ, వైస్ చైర్మన్ రాజీవ్ నన్నపనేని చెప్పారు. నాట్కో పార్మా వంటి దిగ్గజంతో జట్టు కట్టడం తమకూ మేలు చేస్తుందని భావిస్తున్నట్టు యాడ్‌కాక్ ఇన్‌గ్రామ్ సీఈఓ ఆండ్రూ హాల్ తెలిపారు. దీని వల్ల మరింత చౌకగా తమ ఔషధాలు అందించగలుగుతామన్నారు. పైగా నాట్కో కంపెనీ 36 శాతం వాటా కోసం ఆఫర్ చేస్తున్న ధర, మార్కెట్ ధర కంటే ఎక్కువగా ఉన్నందున మైనారిటీ వాటాదారులకూ మేలు జరుగుతుందన్నారు.

# కేటీఆర్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలి





## సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మహ్మద్ జహీరుద్దీన్

**రాజేంద్రనగర్,జులై24(సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ ఆ పార్టీ డివిజన్ అధ్యక్షులు మహ్మద్ జహీరుద్దీన్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు.దీంతో పాటు పండ్లు,బిస్కెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహ్మద్ జహీరుద్దీన్ మాట్లాడుతూ. నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు.కేటీఆర్ సారథ్యంలో రాబోయే ఎన్నికల్లో గెలుపొందడం ఖాయమన్నారు.కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు.తెలంగాణ ప్రజల ఆశీర్వాదం తో ఆ భగవంతుడు మరింత మనోధైర్యాన్ని ఇచ్చి గట్టిగా పోరాడే శక్తిని ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు,నాయకులు సమన్వయంతో పనిచేసి సత్తాచాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్ ఉపాధ్యక్షులు ఆదిరాల రవికుమార్ మహిళా అధ్యక్షురాలు షహజాదీ,సంయుక్త కార్యదర్శి ఇబ్రహీం సలీం,దౌలత్,ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ఐఆర్,డీపీఆర్,ను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ పరిధిలోనే ఉంచాలి

## పార్లమెంటు స్థాయి సంఘం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు..



**రాజేంద్రనగర్,జులై 24(సూర్యరేఖ)** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్)ను వేరు చేయవద్దని గ్రామీణాభివృద్ధిపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేధిక అందజేసింది.ఈ విషయాన్ని గురువారం ఎన్ఐఆర్డీపీఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు మహమూద్ అలీ,బీడీవీకే మూర్తి, ప్రధాన కార్యదర్శి ఎ.పరశురాముడు అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఉపేందర్ రాణా.కె.గాయత్రిప్రభ, కార్య నిర్వాహక కార్యదర్శి జి.శివయ్య,లు, అకాడమిక్ అసోసియేషన్ ప్రతినిధులు మీడియాకు వెల్లడించారు. ఎన్ఐఆర్డీపీఆర్ బలోపేతానికి వ్యూహాత్మక సంస్కరణలు చేపట్టాలని,అధికారుల మార్పుజరగాలని పూర్తి స్థాయి నియామకాలను చేపట్టాలని కమిటీ సిఫార్సు చేసిందన్నారు.2025 జూలై 22న పార్లమెంటులో గ్రామీణాభివృద్ధిపై ఏర్పడిన పార్లమెంటరీ స్థాయి సంఘం చైర్మన్ గా ఉన్న కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి శంకర ఉలక అధ్యక్షతన ప్రవేశపెట్టిన తమ 10వ నివేదికలో 2020లో వ్యయ విభాగం(డీఓఈ)చేసిన సిఫార్సు లు తప్పుదోవ పట్టించేది ప్రతికూలమైనదిగా అభివర్ణించిందన్నారు.ఆ సిఫార్సు ప్రకారం ఎన్ఐర్డీపీఆర్ ను డీమ్డ్ యూనివర్సిటీగా లేదా స్వయంప్రతిపత్తి కలిగిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా మార్చాలని ఉందన్నారు.అయితే అలా కాకుండ ఎన్ఐర్డీపీఆర్ ను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ పర్యవేక్షణలోనే ఉంచాలని, గ్రామీణాభివృద్ధిపై ఏర్పడిన పార్లమెం టరీ స్థాయి సంఘం సూచించిదన్నారు.సంస్థ పాలన పరిపాలన సంస్కరణలను పర్యవేక్షించడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అధ్వర్యంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని పార్లమెంటు స్థాయి సంఘం ప్యానెల్ సిఫార్సు చేసిందన్నారు.సంస్థలో క్షీణిస్తున్న పనితీరు, అంతర్గత దుర్వినియోగాన్ని ప్రస్తావిస్తు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అకాడమిక్) రిజిస్ట్రార్,ఫైనాన్స్ అడ్వయిజర్ వంటి కీలక అధికారుల స్థానంలో ఖాళీలు ఉండటం సంస్థ పనితీరును బలహీనపరిచిందని నివేదికలో పేర్కొన్నారు. ఇన్ఫ్రాస్ట్రక్టర్ నిర్వాహణ పడిపోయిందని ఉద్యోగుల మనో ధైర్యం దెబ్బదిన్నదని అడ్మినిస్ట్రేటివ్ స్టాప్ కాలేజ్ ఆఫ్ ఇండియా రూపొందించిన పరివర్తన మార్గ ప్రణాళిక వంటి వ్యూహాత్మక ప్రణాళికలు అంతర్గత సంప్రదింపులు లేకుండ పక్కన బెట్టబడ్డాయని కమిటీ పేర్కొందన్నారు. కేంద్రీకృత,తదితర నిర్ణయాల ప్రక్రియ సంస్థ పనితీరును స్థంబింపచేసిందని కమిటీ వ్యాఖ్యానిస్తు పాలనను స్థిరీకరించడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరిందన్నారు. ఎన్ఐర్డీపీఆర్ లో తీవ్రమైన కొరతపై కమిటీ ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మంజూరైన 640 పోస్టులకు గాను 419 ఖాళీగా ఉన్నాయని నివేధికలో చెబుతూ,ఈ కొరత కారణంగా ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడం, పరిశోధనలు చేయడం,దేశ వ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థలు,90 విస్తరణ శిక్షణ కేంద్రాలకు మద్దతివ్వడం వంటి సంస్థ సామార్థ్యం పై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుందని నివేధికలో పేర్కొన్నట్లు తెలిపారు. నిర్దిష్టకాలపరిమితితో అత్యవసరంగా ఎన్ఐఆర్డీపీఆర్ లో నియామకాలు చేపట్టాలని కమిటీ కోరిందన్నారు. విద్యా నాయకత్వ రంగాలలో అన్ని కీలక పోస్టులను పూర్తి స్థాయి ప్రతిపాదికన భర్తీ చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖను పార్లమెంటు స్థాయి సంఘం కోరిందన్నారు.తగినంత మానవ వనరులు లేకపోతే సంస్థ తన జాతీయ విధులను నిర్వర్తించలేదని ప్యానెల్ హెచ్చరించిందన్నారు. ఎన్ఐఆర్డీపీఆర్ లో ప్రస్తుత నాయకత్వంపై తీవ్రమైన లోపం ఉందని నివేధికలో పేర్కొంది. నాయకత్వం మార్పు అవసరమన్నారు. అంతర్గత ఆదాయ గణనీయమైన కార్పస్ ఫండ్ ఉన్నప్పటికి జీతాలు,వైద్య రీయంబర్స్ మెంట్,విక్రేతలకు చెల్లింపులలో జాప్యాలు జరుగుతున్నాయని పేర్కొన్నారని గుర్తుచేశారు. తమ జీతాల కోసం వ్యక్తిగత అధ్యాపకులను ఆదాయాన్ని సృష్టించుకోమ్మని అడగాడాన్ని కమిటీ తీవ్రంగా ఖండించిందన్నారు.ఇది నిలకడలేనిది, మనోధైర్యాన్ని దెబ్బతీసేదిగా ఉందని పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులు తెలిపారని ఎన్ఐఆర్డీపీర్ ఉద్యోగ సంఘం నాయకులు తెలిపారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**జగిత్యాల :** మహిళలకు సాధికారత కల్పించడానికి అన్ని జీవనోపాధి అంశాలలో వారిని బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.గురువారం రోజున జిల్లాలో మున్సిపల్ పార్క్ ఎదురుగా ఆనంద్ భవన్ టౌన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి, అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ మాఫీ కింద 2 వేల 670 స్వశక్తి సంఘాలకు 3 కోట్ల 11 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. వడ్డీ లేని రుణాల కింద 123 సంఘాలకు 17 కోట్ల రూపాయలను, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 25 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 17 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. మహిళల ఆదాయం పెంచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగింది. 138 ప్రభుత్వ స్కూళ్ళలో 2 కోట్ల 53 లక్షల నిధులతో మరమ్మతులు చేయించడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గం కు 3 కొత్త బస్సులు బీర్ పూర్, సారంగాపూర్, రాయికల్ కు మంజూరు అయినట్లు తెలిపారు.ఆనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని, ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందని అన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఐటీ శాఖ మంత్రి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని కోరుట్ల బీఆర్ఎస్ పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీఆర్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి కార్యకర్తలు పంపిణీ చేశారు.ఆనంతరం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో బాగుండాలని అన్నారు. భవిషత్‌లో మరింత ఉన్నతస్థాయిలో నిలువాలని ఆకాంక్షించారు.సెక్టార్ దిక్సూచి రేపటి తెలంగాణ అభివృద్ధి ప్రదాత,ఎల్లప్పుడూ పేద ప్రజల గురించి ఆలోచించే నాయకుడని కొనియాడారు.ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలను,యువకులను కంటికి రెప్పలా కాపాడుకొంటారని అన్నారు.ఈ వేడుకల్లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మాజీ జిల్లా రైతు సేవా సమితి అధ్యక్షులు చీటి వెంకట్ రావు, మైనార్టీ అధ్యక్షులు ఫహీం,తాజా మాజీ సర్పంచులు కేతి రెడ్డి భాస్కర్,వనతడుపుల అంజయ్య ,సందయ్య,నరేష్,సత్యనారాయణ, తాజా మాజీ కౌన్సిలర్ లు ముజాఫర్ అహ్మద్, పేర్ల సత్యం,యువ నాయకులు రాజకుమార్,పొట్ట సురేందర్,గంగాధర్,అర్బజ్,గేల్లా శ్రీను,విజయ్, శేఖర్,సంతోష్ తదితరులు ఉన్నారు.

## బుగ్గారం జి.పి.లో రికార్డుల తనిఖీ బయట పడ్డ మరింత దుర్వినియోగం - అక్రమాలు



**జగిత్యాల :** జిల్లాలోని బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రికార్డుల తనిఖీ జరిగింది. ఈ తనిఖీల్లో మరింత దుర్వినియోగంతో పాటు అనేక అక్రమాలు బయట పడ్డాయని పిర్యాదు దారుడైన విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రికార్డుల పరిశీలకులు బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట విలేఖరులతో మాట్లాడారు. ఈ తనిఖీల్లో బయట పడ్డ దుర్వినియోగాన్ని, అక్రమాలను, అధికారుల, పాలకుల తప్పిదాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇకనైనా అధికారులు సక్రమంగా స్పందించి చర్యలు చేపట్టక పోతే న్యాయస్థానాల దృష్టికి కూడా తీసుకెళ్ళి తగు న్యాయ పోరాటం చేస్తామన్నారు. ప్రజలు, యువకులు, విద్యావంతులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా అవినీతి, అక్రమాలు జరిగినా సమాచారం ఇవ్వాలని వారు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి తగు న్యాయం కోసం చట్ట బద్ధంగా పోరాటం చేస్తామన్నారు. ఈ రికార్డుల తనిఖీలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (స్వచ్ఛంద సంస్థ) జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పం చిన్నా రెడ్డి, జిల్లా కార్యదర్శి పల్లికొండ అనిల్, రిటైర్డ్ టీచర్ చెట్ పల్లి రాజమల్లయ్య, విడిసి కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

### సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్




**మెట్ పల్లి :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హెచ్చరించారు.గురువారం మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం(కళా నగర్)లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం పై అవగాహన సమావేశంను నిర్వహించారు..ముఖ్య అతిథిగా పాల్గొన్న హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలు చట్టంలో ఉందన్నారు.మెట్ పల్లి డివిజన్లో వృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్ కు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారుఎం అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి వెల్మల ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్స్‌కు మరింత రక్షణ

### యుగంతర్ అనే స్వచ్ఛంద సంస్థ మధ్య అవగాహనా ఒప్పందం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్స్‌కు మరింత రక్షణ కల్పించేలా తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్, బెంగళూరు ప్రధాన కేంద్రంగా పనిచేసే యుగంతర్ అనే స్వచ్ఛంద సంస్థ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా ట్రాన్స్‌జెండర్‌ల ప్రొటెక్షన్ సెల్ ప్రైడ్ పోలీస్ కింద అందించే సేవలు మరింత మెరుగుపడనున్నాయి.ఈ ఒప్పంద ప్రకారం తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ పోలీసులు, యుగంతర్ సభ్యులు ట్రాన్స్‌జెండర్‌లకు సేవలు అందించనున్నారు. వారు ఏదైనా సంక్షోభంలో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం, చట్టపరమైన సహకారం అందించడం, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించడం, అందుకోసం పోలీసులకు శిక్షణ ఇవ్వడం, ప్రజల్లో అవగాహన కల్పించడం లాంటి సేవలు ఇందులో ఉన్నాయి.యుగంతర్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్‌లోని తన క్వీర్ ట్రాన్స్ వెల్‌నెస్ అండ్ సపోర్ట్ సెంటర్ ద్వారా ట్రాన్స్‌జెండర్‌ల సహాయార్థం నైపుణ్యంగల సభ్యుల సంఖ్యను, మౌలిక సదుపాయాలను మెరుపర్చనుంది. ఈ ఒప్పందానికి సంబంధించిన వివరాలను తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ అదనపు డీజీపీ చారుసిన్హా ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు



## కింగ్‌డమ్ మూవీ.. ఏపీలో టికెట్ ధరల పెంపునకు అనుమతి

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ యాక్షన్ చిత్రం కింగ్‌డమ్. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రం జూలై 31న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సినిమాలో విజయ్ సరసన భాగ్యశ్రీ బోర్సే కనిపించనుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈ సినిమా టికెట్ రేట్ల పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతులిచ్చింది. సినిమా విడుదల రోజు నుంచి పది రోజుల వరకు ధరలు పెంచుకోవచ్చని ఆదేశాలిచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.75 అదనంగా వసూలు చేసేందుకు అనుమతులు జారీ చేసింది. కాగా.. ఈరోజు రిలీజైన పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లుకు భారీగా ధరలు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే.



## బాబాయ్ సినిమాను పట్టించుకోని రామ్ చరణ్!

పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన చిత్రం హరిహర వీరమల్లు. దాదాపు ఐదేళ్లపాటు షూటింగ్ చేసిన ఈ సినిమా ఎట్టకేలకు జూలై 24న థియేటర్లలో విడుదలైంది. ఎప్పటి నుంచి ఈ చిత్రం కోసం నిరీక్షించిన అభిమానులు భారీగానే ఆశలు పెట్టుకున్నారు. బాక్సాఫీస్ బద్దలవుతుందని రిలీజ్‌కు ముందు హల్‌చల్ చేశారు. కానీ తొలి ఆట నుంచే ఊహించని విధంగా ఫ్యాన్స్ నిరాశకు గురయ్యారు. ఉత్సాహంగా థియేటర్‌కు వెళ్లిన అభిమానులు.. బయటికి వచ్చేటప్పుడు మాత్రం ఆ జోష్ కనిపించలేదు. దీంతో తొలిరోజే వీరమల్లుకు పెద్ద షాక్ తగిలినట్లే అర్థమవుతోంది. అయితే హరిహర వీరమల్లు రిలీజ్ కావడంతో మెగా హీరోలంతా పవన్ కల్యాణ్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మెగా హీరోల్లో వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ ట్వీట్ చేస్తూ సినిమా సక్సెస్ కావాలంటూ ట్వీట్ చేశారు. వీరితో పాటు పలువురు టాలీవుడ్ తారలు వీరమల్లు చిత్రం రిలీజ్ వేళ మద్దతుగా పోస్టులు పెట్టారు. అయితే మెగా హీరో, చిరంజీవి తనయుడు రామ్ చరణ్ మాత్రం బాబాయ్ సినిమా రిలీజ్‌కు ముందు ఎలాంటి పోస్ట్ చేయలేదు. ట్రైలర్ రిలీజ్ రోజు మాత్రమే పోస్ట్ పెట్టిన చెర్రీ.. హరిహర వీరమల్లు విడుదలకు ముందు ఎలాంటి విషెస్ చెప్పలేదు. దీంతో బాబాయ్ సినిమాకు చెర్రీ పోస్ట్ పెట్టకపోవడంపై నెటిజన్స్ చర్చించుకుంటున్నారు. మరోవైపు పెద్ది సినిమాతో బిజీగా ఉండడం వల్లే కుదరక పోయి ఉండొచ్చని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా బాబాయ్ చిత్రానికి మెగా హీరో రామ్ చరణ్ సపోర్ట్ చేయకపోవడం గమనార్హం.

## చాలా ఆసక్తిగా ఉన్నా.. పెళ్లిపై మృణాళ్ ఠాకూర్ కామెంట్స్ వైరల్



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ మృణాళ్ ఠాకూర్ ఈ భామ ప్రస్తుతం టాలీవుడ్ హీరో అడివిశేష్ నటిస్తోన్న డెకాయిట్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు బాలీవుడ్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నటిస్తోన్న సన్ ఆఫ్ సర్దార్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ప్రొఫెషనల్‌గా బిజీగా ఉన్న ఈ సుందరి తన వ్యక్తిగత జీవితం గురించి చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఏంటీ మృణాళ్ ఠాకూర్ షేర్ చేసింది పెళ్లి విషయమా.. ఏంటని ఆలోచిస్తున్నారా..? అయితే మీరనుకుంటున్నది నిజమే. కపిల్ శర్మతో చేసిన మృణాళ్ ఠాకూర్ చిట్‌చాట్‌లో ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించింది. తాను పెళ్లి చేసుకోవడం, పిల్లలను కనే విషయంలో చాలా ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడించింది మృణాళ్ ఠాకూర్. అంతేకాదు తల్లి కావడం తనకు ఎప్పటి నుంచో ఉన్న కల అని కూడా చెప్పుకొచ్చింది. అయితే ఇప్పుడు మాత్రం పెళ్లికి సంబంధించి ఎలాంటి ప్లాన్ లేదని.. ప్రస్తుతానికి ఫోకస్ అంతా కెరీర్‌పైనే పెట్టానని స్పష్టం చేసింది. ఇక నిజాయితీ తన మనసులో మాట బయటపెట్టిన మృణాళ్ ఠాకూర్‌పై అంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. షనీల్ డియో కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న డెకాయిట్ డిసెంబర్ 25న విడుదల కానుంది. డెకాయిట్ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్‌లో మృణాల్ ఠాకూర్ ఓ చేత్తో స్టీరింగ్ తిప్పుతూ.. మరోచేతిలో పిస్తోల్ పట్టుకొని కనిపిస్తుంది. పక్కనే అడివి శేష్ సిగరెట్ వెలిగిస్తున్నాడు. హీరోహీరోయిన్లిద్దరూ ఏదో మిషన్‌లో పాల్గొంటున్నట్టుగా ఉన్న ఈ పోస్టర్ డెకాయిట్‌లో సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మృణాళ్ ఠాకూర్ మరో నాలుగు సినిమాలను కూడా లైన్‌లో పెట్టింది.

## నాన్న ప్రతిరూపం మా తారకరాముడు..! అభిమానుల కళ్లు చెమ్మగిల్లేలా చేస్తున్న వీడియో



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ త్వరలోనే వార్2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి వార్ 2 సినిమాలో నటిస్తున్నారు ఎన్టీఆర్. ఈ సినిమాతో పాటు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. అలాగే దేవర 2లోనూ నటిస్తున్నారు ఎన్టీఆర్. కాగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఇప్పుడు ఓ వీడియోను సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నారు. ఎన్టీఆర్ తండ్రి హరికృష్ణకు సంబంధించిన ఓ పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియోలో హరికృష్ణను చూసిన నందమూరి ఫ్యాన్స్ అచ్చం ఎన్టీఆర్ లానే ఉన్నారు అంటూ తెగ మురిసిపోతున్నారు. అలాగే కొంతమంది ఎమోషనల్ కామెంట్స్ చేస్తున్నారు.

సోషల్ మీడియాలో హరికృష్ణకు సంబంధించిన ఓ పాత వీడియో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియోలో హరికృష్ణ నవ్వుతూ మీడియాతో మాట్లాడుతూ కనిపించారు. ఈ వీడియాలో హరికృష్ణ.. అచ్చం జూనియర్ ఎన్టీఆర్ లానే ఉన్నారు. దాంతో నందమూరి అభిమానులు ఈ వీడియాను నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు. హరన్నను చూస్తుంటే తారక్ అన్నాను చూసినట్టే ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు అభిమానులు. హరికృష్ణ హీరోగా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు. హరికృష్ణ ఓ రోడ్డు ప్రమాదంలో కన్ను మూసిన విషయం తెలిసిందే.. 2018, ఆగస్టు 29 న జరిగిన రోడ్డు ప్రమాదంలో హరికృష్ణ కన్నుమూశారు. ఉదయం 4:30గంటలకు హైదరాబాదు నుండి మరో ఇద్దరు వ్యక్తులతో కలసి స్వయంగా కారు నడుపుతూ కావలిలో జరగబోయే ఒక పెళ్ళికి వెళ్తున్న సమయంలో కారు అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదం జరిగినపుడు కారు పలుసార్లు పల్టి కొట్టడం వలన తీవ్రగాయాలలైన హరికృష్ణను నార్కట్‌పల్లి లోని కామినేని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు, అయినా ఫలితం లేకపోయింది.

## స్టార్ నటులు లేకుండా వారం రోజుల్లో రూ.150 కోట్లు.. బాలీవుడ్‌లో 'సైయారా' సంచలనం

బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటువంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీమ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,